ప్రజా **రిపబ్లిక్**

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -345 | పేజీలు - 8 వెల - 03/- | గురువారం2 ఏప్రిల్ 2026


# అమరావతి ఇక ప్రజారాజధాని..

## ఇంచుకూడా కదలించలేరు

## వింజమూరు పర్యటనలో సిఎం చంద్రబాబు



**నెల్లూరు, ఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-** నా జీవితంలో వైసీపీ లాంటి పార్టీని, జగన్ లాంటి వ్యక్తిని చూడలేదు’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసి ఆనందించారని మండిపడ్డారు. అమరావతి తీర్మానం రోజున వైసీపీ సభ్యులు అసెంబ్లీకి రాలేదన్నారు. అమరావతి ఏకైక ప్రజా రాజధాని అని... ఇక ఇంచు కూడా ఎవ్వరూ కదిలించలేరని స్పష్టం చేశారు. సిఎం వింజమూరులో సిఎం పర్యటించారు. వింజమూరులో

మిగతా 2లో.

# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం





## సభలో బిల్లు ప్రవేశ పెట్టిన నిత్యానంద రాయ్

## చర్చలో పాల్గొన్న 11 పార్టీల ఎంపిలు

## ఏకగ్రీవంగా ఆమోదించిన సభ

## వైకాపా సభ్యుల వాకౌట్

**న్యూఢిల్లీఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-** ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం సుమారు రెండు గంటలపాటు దీనిపై చర్చ జరిగింది. తెదేపా, భాజపా, జనసేన, కాంగ్రెస్, వైకాపా, సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. లోక్‌సభలో ఆమోదం పొందిన అనంతరం ఈ బిల్లు రాజ్యసభకు వచ్చినట్లు సెక్రటరీ జనరల్ ప్రకటించారు. గురువారం కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ దీన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మొదలు దాదాపు గంటసేపు బిల్లుపై చర్చ జరిగే అవకాశం ఉంది. అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంతో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. అమరావతి బిల్లుపై చర్చలో 11 పార్టీలకు చెందిన 18 మంది ఎంపీలు పాల్గొన్నారు.

మిగతా 2లో.

# చారిత్రాత్మక ఘట్టం



## ఇది ప్రజా విజయం అంటూ పవన్ కల్యాణ్ ప్రకటన

## 33 వేల ఎకరాలిచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు వెల్లడి

## ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబులకు హృదయపూర్వక కృతజ్ఞతలు

2లో.

# నాటో కూటమి నుంచి వైదొలగే యోచనలో అమెరికా... ?

## ట్రంప్ వ్యాఖ్యలు దేనికి సంకేతం?



2లో.

# చేనేతలకు ఉచిత విద్యుత్

## చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు

## మరమగ్గాలకు నెలకు 500 యూనిట్లు

## ఏటా ప్రభుత్వం 150కోట్ల భారం

## వెల్లడించిన మంత్రి గొట్టిపాటి



**అమరావతిఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-** ఇచ్చిన హామీ మేరకు చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్అన్నారు. ఈ పథకం ద్వారా ఏటా ప్రభుత్వం రూ.150కోట్లు పైనే భరిస్తోందని మంత్రి వెల్లడించారు. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ జగన్ నాశనం చేసిన విద్యుత్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు తన అపార అనుభవంతో గాడిలో పెడుతున్నారని మంత్రి అన్నారు. 22 నెలలుగా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా

మిగతా 2లో.

# విద్యాశాఖపై లోకేశ్ సమీక్ష...

## మధ్యాహ్న భోజనం, క్లిక్కర్ విధానంపై కీలక ఆదేశాలు



**అమరావతిఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక సదుపాయాల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా, విద్యావ్యవస్థలో చేపట్టాల్సిన సంస్కరణలపై ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో సమగ్రశిక్ష అధికారులతో

మిగతా 2లో.



2లో.

# శ్రీరాముని ఆశీస్సులతో ధర్మపాలన అందిస్తాం

## ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణోత్సవంలో సీఎం చంద్రబాబు

## స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పణ

## శ్రీరాముని స్ఫూర్తితో ధర్మబద్ధమైన పాలన అందిస్తామని స్పష్టీకరణ

## రామరాజ్యంలాగే కూటమి పాలన సాగాలని ఆకాంక్ష

# తేయాకు ఆకులు కోసి, కార్మికులతో సెల్ఫీ దిగిన ప్రధాని నరేంద్రమోదీ

## అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అసోంలో పర్యటించిన ప్రధాని మోదీ

## గోగముఖ్‌లో జరిగిన బహిరంగ సభకు హాజరు

## అసోంలో బీజేపీ హ్యాట్రిక్ సాధిస్తుందని ధీమా



2లో.

# దోచుకోవడానికే అమరావతి ప్లాన్

## అబద్ధాలు, అడ్డగోలు సంపాదన బాబు నైజం

## రాష్ట్రానికి రాజధాని అన్నది ఎక్కడా లేదు

## కేంద్రానికి మాత్రమే రాజధాని అవసరం

## మావిగన్ అంటూ కొత్త ఆలోచన ప్రకటించిన జగన్

**అమరావతిఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-** చంద్రబాబు లాంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ ప్రజలు చేసుకున్న దురదృష్టమని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అమరావతి పేరుతో దోపిడీకి రంగం సిద్ధం చేశారని మండిపడ్డారు. అబద్ధాలు, అడ్డగోలు సంపాదన చంద్రబాబుకు తెలిసిన విద్య అని అన్నారు. చంద్రబాబుకు నిజాయితీ, చిత్తశుద్ధి లేవని, ఆయన దృష్టిలో పరిపాలన అంటే కేవలం అవినీతి, దోపిడీ మాత్రమేనని జగన్ దుయ్యబట్టారు.



మిగతా 2లో.





# సంక్షేమానికి పెద్దపీట

## దీపం 2.0, గ్యాస్ పైప్‌లైన్ ప్రణాళిక

## నీటి ప్రాజెక్టులు, చెరువు పునరుద్ధరణ చర్యలు

## నెల్లూరు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి

## నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభం

## రైతులతో సీఎం మాటామంతీ



రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# అమరావతి ఇక ప్రజారాజధాని..

**మొదటిపేజీ తరువాయి**

నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరుగుతోందని... ఆమోదం పొంది గురువారంరాజ్యసభకు వెళుతుందని సీఎం తెలిపారు. ఒకటో తేదీ వస్తే పేదలే గుర్తొస్తారని.. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 63 లక్షల మందికి ఫించన్లు ఇస్తున్నామన్నారు. ఫించన్లను మొక్కుబడిగా ఇవ్వడం లేదని... గౌరవంగా ఇంటి వద్దే ఇచ్చే కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్లు, తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు. స్త్రీశక్తి సూపర్ సక్సెస్ అయిందని.. ఆడబిడ్డలు దర్జాగా ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి వెళుతున్నారని తెలిపారు. 'మా ఆడబిడ్డల కోసం దీపం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పీఎంజీ కనెక్షన్ తీసుకున్నా.. ఏడాదికి రూ. 2,465లు సబ్సిడీ ఇస్తాం' అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉదయగిరికి కూడా నీరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'నాపై కోపంతో పోలవరం ప్రాజెక్ట్‌ను గోదావరిలో కలిపేశారు. గోదావరి పుష్కరాల లోపు పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరంతో ఉదయగిరి ప్రాంతానికి నీటి కొరత ఉండదు' అని అన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెరగడం లేదని.. అందుకే ఖ4 ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

---------------

# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**మొదటిపేజీ తరువాయి**

చర్చ తర్వాత అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు. అమరావతి రైతుల త్యాగం అపారమైందని పలువురు ఎంపిలు అన్నారు. లోక్‌సభలో ఎంపీ మాట్లాడుతూ.. రైతుల త్యాగం ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రైతు భూమి కేవలం ఆస్తి కాదని, అది వారి జీవితంతో సమానమన్నారు. తండ్రికి బిడ్డతో ఉండే అనుబంధం ఎలా ఉంటుందో రైతుకు భూమితో బంధం ఉంటుందని వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం రైతులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి సుమారు 33 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. ఈ త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది తెలిపారు. వైసీపీ నేతలు అమరావతిని తక్కువ చేసి మాట్లాడారని మండిపడ్డారు. అమరావతి అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న సమయంలో వైసీపీ సభ్యులు వాక్‌అవుట్ చేయడం దురదృష్టకరమన్నారు. ఇది రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను అవమానించినట్లే పలువురు ఎంపిలు తెలిపారు.

# శ్రీరాముని ఆశీస్సులతో ధర్మపాలన అందిస్తాం

**ఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-**

శ్రీరాముడి ఆశీస్సులతో, ఆయన చూపిన మార్గంలో ధర్మాన్ని అనుసరించి రాష్ట్రంలో ధర్మబద్ధమైన పాలన అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాముడి పేరు వినగానే సుపరిపాలన, రామరాజ్యం గుర్తుకు వస్తాయని, అదే స్ఫూర్తితో తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఆయన తన అర్ధాంగి భువనేశ్వరితో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

అంతకుముందు, ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు టీటీడీ అధికారులు, పండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఈ నయనానందకరమైన కల్యాణ వేడుకను వేలాది మంది భక్తులు కనులారా వీక్షించారు. అనంతరం అర్చకులు ముఖ్యమంత్రిని ఆశీర్వదించి, స్వామివారి ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా 'జై శ్రీరామ్' నినాదంతో తన ప్రసంగాన్ని ప్రారంభించిన చంద్రబాబు.. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సంపద, ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని శ్రీరాముడిని ప్రార్థించినట్లు తెలిపారు. "రాష్ట్ర విభజన అనంతరం ఒంటిమిట్ట ఆలయాన్ని టీటీడీలో విలీనం చేసి, ఏటా బ్రహ్మోత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నాం. ఈ రోజు మనకు ఎంతో పవిత్రమైనది" అని అన్నారు.

ఇదే రోజు లోక్‌సభలో అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. "పూర్వం దేవేంద్రుడు పాలించిన రాజధాని అమరావతి అయితే, నేడు మనం నిర్మిస్తున్నది ప్రజారాజధాని అమరావతి. శ్రీరాముని ఆశీస్సులతో ధర్మాన్ని పాటించి మీకు అండగా ఉంటాం. రామరాజ్యంలాగే మీకు సుపరిపాలన అందిస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారు.

# నాటో నుంచి వైదొలగే యోచనలో అమెరికా... ?

**ఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, నాటో సైనిక కూటమిపై మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నాటో ఒక 'కాగితపు పులి' అని అభివర్ణిస్తూ, కూటమి నుంచి వైదొలగే విషయం పునఃపరిశీలన స్థాయి కూడా దాటిపోయింది అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో సైనిక ఘర్షణ విషయంలో యూరప్ మిత్రదేశాలు మద్దతు ఇవ్వకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇరాన్‌తో యుద్ధం, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు నాటో దేశాలు ముందుకు రాకపోవడాన్ని ట్రంప్ తప్పుపట్టారు. ఈ విషయంలో మిత్రదేశాలు 'పిరికిపందలు' అంటూ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఘాటుగా పోస్ట్ చేశారు. బ్రిటన్‌కు చెందిన 'ది టెలిగ్రాఫ్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో, నాటో నుంచి వైదొలగడం గురించి మాట్లాడుతూ, "అవును, ఈ విషయం గురించి ఇక ఆలోచించడానికేమీ లేదు. నేను నాటోను ఎప్పుడూ కాగితపు పులిగానే చూశాను, ఈ విషయం పుతిన్‌కు కూడా తెలుసు" అని స్పష్టం చేశారు."మేం ఉక్రెయిన్ విషయంలో వారికి (నాటో దేశాలకు) అండగా నిలిచాం. కానీ ఇరాన్ విషయంలో వారు మాకు మద్దతుగా నిలవలేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆయన అభిప్రాయానికి అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా మద్దతు తెలిపారు. "మనకు అవసరమైనప్పుడు సైనిక స్థావరాలను నిరాకరించే మిత్రదేశాలతో కూటమి వల్ల ప్రయోజనం ఏమిటి?" అని ప్రశ్నించారు. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో స్పెయిన్, ఫ్రాన్స్ వంటి దేశాలు తమ సైనిక స్థావరాలను, గగనతలాన్ని ఉపయోగించుకోవడానికి అమెరికాకు అనుమతి నిరాకరించిన విషయం తెలిసిందే.

మిత్రదేశాల వైఖరితో 77 ఏళ్ల నాటి నాటో కూటమి భవిష్యత్తు ప్రమాదంలో పడింది. ఈ పరిణామాలపై ఇరాన్ విషయంలో బుధవారం రాత్రి ట్రంప్ జాతినుద్దేశించి ప్రసంగించనున్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. దీంతో ఆయన ఏం మాట్లాడతారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# తేయాకు ఆకులు కోసి, కార్మికులతో సెల్ఫీ దిగిన ప్రధాని నరేంద్రమోదీ

**దిబ్రుగఢ్ ఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అసోంలోని దిబ్రుగఢ్ జిల్లాలోని ఒక తేయాకు తోటను సందర్శించారు. అక్కడి మహిళా కార్మికులతో కలిసి తేయాకు ఆకులను కోశారు. వారితో సెల్ఫీలు దిగారు. ఈ ఫొటోలను మోదీ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. పలువురు కార్మికులు మోదీతో సెల్ఫీ దిగేందుకు ఆసక్తి చూపించారు. మోదీ రాక నేపథ్యంలో గిరిజన కార్మికులు సంప్రదాయ నృత్యంతో ఆయనకు స్వాగతం పలికారు.అసోం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గోగముఖ్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అసోంలో బీజేపీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ యువరాజు రాహుల్ గాంధీకి వందోసారి ఓటమి తప్పదని ఎద్దేవా చేశారు.అసోం మాజీ సీఎం శర్బానంద సోనోవాల్, ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విభజన విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. అసోంలో ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఆదివాసీల హక్కులను కాపాడుతామని హామీ ఇచ్చారు.

# చారిత్రాత్మక ఘట్టం

**అమరావతిఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-**

ఆంధ్రప్రదేశ్ ఏకైక, శాశ్వత రాజధానిగా అమరావతిని నిర్ధారిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర చరిత్రలోనే ఒక చారిత్రాత్మక, కీలకమైన ఘట్టమని అభివర్ణించారు. ఈ చరిత్రాత్మక సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కోట్ల మంది ప్రజలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజల సంకల్పానికి, ఆకాంక్షలకు ఈ బిల్లు ప్రతిబింబమని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా అమరావతి రైతుల మహోన్నత త్యాగాన్ని పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా స్మరించుకున్నారు. "తరతరాలు గుర్తుంచుకునేలా, అపారమైన విశ్వాసంతో 33,000 ఎకరాలకు పైగా భూములను రాజధాని కోసం త్యాగం చేసిన రైతులకు నా ప్రగాఢ గౌరవాన్ని, కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు. అదే సమయంలో, అమరావతికి బలమైన పునాది వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వాన్ని మనస్ఫూర్తిగా కొనియాడారు. ఈ బృహత్ కార్యం వాస్తవరూపం దాల్చడానికి నిరంతరం మద్దతుగా నిలుస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ఎన్డీయే ప్రభుత్వానికి పవన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# చేనేతలకు ఉచిత విద్యుత్

**మొదటిపేజీ తరువాయి**

ట్రూడౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని చెప్పుకొచ్చారు. యువగళం పాదయాత్రలో చేనేతలకు నారా లోకేశ్ ఇచ్చిన హామీ నేటి నుంచి అమల్లోకి రానుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో పాదయాత్ర సందర్భంగా చేనేతలు పడుతున్న కష్టాలను చూసిన లోకేశ్ వారికి ఇచ్చిన హామీని ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి చేర్చిందని తెలిపారు. జగన్ చేసిన నష్టాలను సరిదిద్దుతూనే రైతులు, చేనేతలు, ఆక్వా, సెలూన్‌లకు సబ్సిడీలు ఇస్తున్నామని అన్నారు. వినూత్న ఆలోచనలతో సోలార్, విండ్, పంప్‌డ్ స్టోరేజ్, బ్యాటరీ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజెన్ విధానాలతో విద్యుత్ కొనుగోళ్ల భారాన్ని తగ్గించుకుంటున్నామని తెలిపారు. బయట నుంచి విద్యుత్ కొనుగోళ్లు తగ్గించి.. చరిత్రలో లేని విధంగా రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి పెంచామని మంత్రి రవికుమార్ తెలిపారు. ఓల్టేజ్ సమస్యలు పరిష్కరించేందుకు పెద్దఎత్తున సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో విద్యుత్ సంస్కరణలు ఇంతటితో ఆగేవి కాదని.. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత వెసులుబాటు కల్పించేలా మార్పులు తీసుకొస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.ఇదిలావుంటే పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను సీజన్ ప్రారంభమయ్యే నాటికి మంజూరు చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలు లేకుండా అవసరమైన అన్ని చర్యలూ చేపట్టినట్లు చెప్పారు. ఆర్డీఎస్ఎస్, పీఎం సూర్యఘర్, వ్యవసాయ విద్యుత్
కనెక్షన్లు, లోవోల్టేజీ సమస్యలపై సీపీడీసీఎల్, నెడ్‌క్యాప్ అధికారులతో సమీక్షించారు. 'గ్రామీణ ప్రాంతాల్లో లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. కొనుగోలు వ్యయం తగ్గించుకోవడానికి పునరుత్పాదక విద్యుత్ వినియోగం పెంచుకోవాలి. నియోజకవర్గానికి ఒక నమూనా సోలార్ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. విద్యుత్ వినియోగదారుల సంతృప్తస్థాయిని 90 శాతానికి పెంచాలని ఆదేశించారు. సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తృతం చేసే దిశగా.. పీఎం సూర్యఘర్ కనెక్షన్లు మంజూరు చేయాలని రవికుమార్ అన్నారు. 'ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సౌర విద్యుత్ కనెక్షన్లతో పాటు వేసవి ముగిసే నాటికి ప్రతి నియోజకవర్గంలో 6 వేల సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలి. ఆర్డీఎస్ఎస్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి. సీపీడీసీఎల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న 11 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను తక్షణం ఇవ్వాలి. వినియోగదారుల అనుమతితో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

# సంక్షేమానికి పెద్దపీట



**నెల్లూరు ఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయగిరి నియోజకవర్గం, వింజమూరులో పేదల సేవలో పాల్గొన్నారు. వింజమూరు ఎస్సీ కాలనీలో యరగొర్ల బాలమ్మ ఇంటికి వెళ్లి వితంతు పింఛను అందించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. తన చిన్న కుమారుడు బాలరాజు కాలేయ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని బాలమ్మ సీఎం దృష్టికి తీసుకొచ్చారు. బాలరాజుకు ప్రభుత్వం తరఫున వైద్యం అందిస్తామని బాలమ్మ కుటుంబానికి సీఎం భరోసా ఇచ్చారు.

రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన వెల్లడించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి.. ఈ బిల్లుకు మద్దతు పలికిన పార్టీలకు రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియచేశారు. గత పాలకులు మూడు ముక్కలాటతో విధ్వంసం చేసి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ఆక్షేపించారు. రాజధానికి చట్టబద్ధత కల్పించే అంశంపై అసెంబ్లీలో తీర్మానం పెడితే కనీసం శాసనసభ సమావేశాలకు కూడా ఆ పార్టీ హాజరు కాలేదన్నారు. రాజధాని ప్రాంతాన్ని స్మశానమని, ఎడారి అని, ముంపు ప్రాంతమని ఎగతాళి చేసి ఆనందించారని సీఎం ఆరోపించారు.

ప్రతీ నెలా మొదటి తేదీన పేదల సేవలో ద్వారా పెద్ద ఎత్తున సంక్షేమం చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు అంతా పేదల సేవలో ఉంటున్నామని తెలిపారు. ప్రతీ నెలా రూ. 2,750 కోట్లను పెన్షన్ల కోసం వ్యయం చేస్తున్న ప్రభుత్వం ఏపీనే అని సీఎం వివరించారు. పొరుగున తమిళనాడులో కేవలం రూ. వెయ్యి మాత్రమే పెన్షన్ గా ఇస్తున్నారని అన్నారు. ప్రజలపై ఉన్న అభిమానం తోనే పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాల్ని చేయగలుగుతున్నామని సీఎం వివరించారు. గత ఏడాది జూన్ లో తల్లికి వందనం కింద ఆర్థిక సహకారం అందించామని.. ఈ ఏడాది జూన్ లోనూ తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని తెలిపారు.

**త్వరలో పైప్ లైన్ లో గ్యాస్**

దీపం 2.0 కింద ఏడాదికి 3 ఉచిత సిలెండర్లను ఇస్తున్నామని త్వరలోనే ప్రతీ ఇంటికీ పైప్ ద్వారా గ్యాస్ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. దీని కోసం ఏడాదికి రూ. 2400 సబ్సీడిని కూడా వినియోగదారుల ఖాతాల్లో వేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం అడ్వాన్సుగా రూ. 1300 కోట్లను ఇచ్చిందని గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. 25 వేల కుటుంబాల్ని దత్తత తీసుకునేందుకు అదానీ ట్రస్టు కూడా ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి వివరించారు.

**జువ్వలదిన్నెపై దుష్ప్రచారం**

ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు పాతచెరువుకు సోమశిల కాలువ నుంచి నీటిని తరలించేందుకు రూ. 34 కోట్లతో పనులు చేపడతామని దీనిపై తక్షణం ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ఏడాది అక్టోబరు నాటికి చెరువును నింపుతామని భరోసా ఇచ్చారు. నీటి భద్రత కోసం స్థానిక వింజమూరు ప్రజలు వేసిన ఒక్క అడుగుకు ప్రజా ప్రభుత్వం వంద అడుగులు ముందుకు వేసి తోడుగా నిలబడుతుందన్నారు. రూ. 70 లక్షల వ్యయంతో చెరువును పునరుద్ధరణకు తీసుకున్న చొరవను ముఖ్యమంత్రి అభినందించారు. నీటి సంరక్షణ కోసం ప్రజలు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

**ఇక పారిశ్రామిక అభివృద్ధే**

నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున పారిశ్రామిక అభివృద్ధి జరుగుతోందని .. రామాయపట్నం పోర్టు, దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ సెంటర్ తో పాటు రక్షణ పరికరాలు, మానవ రహిత విమానాలు తయారవుతాయని .. ఇఫ్కో సెజ్ లో ఏర్పాటు కానున్న సౌర ఫలకాల తయారీ సహా వేర్వేరు పరిశ్రమల ద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని 2018 లోనే కేంద్రానికి లేఖ రాసి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేసినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. రూ. 285 కోట్లతో దీని నిర్మాణం చేపట్టామని.. దీనిని వక్రీకరించి కొందరు హిట్ అండ్ రన్ నేరాల రాజకీయం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు.

**గతం అంతా అరాచకమే**

2019-24 మధ్య జరిగిన అరాచక, విధ్వంస పాలన కొనసాగిందని అలాంటి వ్యక్తిని తన జీవితంలో చూడలేదని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఎవరూ మత్స్యకారులకు అన్యాయం చేసే పరిస్థితి ఉండదన్నారు. తమిళనాడు నుంచి వచ్చే మత్స్యకారులు ఎవరూ మన జలాల్లో చేపల వేట చేయకుండా నిఘా పెట్టాలని నెల్లూరు, తిరుపతి కలెక్టర్లను సీఎం వేదిక నుంచి ఆదేశించారు.

# దోచుకోవడానికే అమరావతి ప్లాన్

**మొదటిపేజీ తరువాయి**

ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జగన్ నిప్పులు చెరిగారు. గత వారం శాసనసభలో అమరావతిపై ప్రవేశపెట్టిన తీర్మానం కేవలం ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నమని జగన్ విమర్శించారు. అసలు రాజ్యాంగంలో రాష్ట్రానికి 'రాజధాని' అనే పదమే లేదని, కేవలం దేశానికి మాత్రమే రాజధాని ఉంటుందని స్వయంగా మంత్రి పార్థసారధి చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాజధాని అనేది రాష్ట్రాల ఇష్టమని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు తమ రాజధానులను తామే నిర్ణయించుకున్నాయని తెలిపారు. అలాంటప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఈ తీర్మానాల పేరుతో ఎందుకు డ్రామాలు ఆడుతోందని జగన్ ప్రశ్నించారు. అమరావతి నిర్మాణ వ్యయంపై జగన్ పలు ఆసక్తికరమైన ప్రశ్నలు సంధించారు. గతంలో 50 వేల ఎకరాల్లో మౌలిక సదుపాయాలకు లక్ష కోట్లు అవుతుందని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు అదనంగా మరో 50 వేల ఎకరాలు ఎందుకు అడుగుతున్నారని నిలదీశారు. చదరపు అడుగుకు రూ. 11 వేల నుండి రూ. 14 వేల వరకు ఖర్చు అవుతుందని చెప్పడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆయన ఆరోపించారు. ఏ స్కాములు లేకపోతే అంత ఖర్చు ఎందుకు అవుతుంది? అభివృద్ధికి అవసరమైన రెండు లక్షల కోట్లు ఎక్కడి నుండి వస్తాయి? ఈ ప్రాజెక్ట్ ఎన్నేళ్లకు పూర్తవుతుందని ఆయన ప్రశ్నించారు. ఐదున్నర గంటల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇలాంటి కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, కేవలం తనను , వైసీపీని దూషించడానికే సభను వాడుకున్నారని జగన్ మండిపడ్డారు. ఒకవైపు అసెంబ్లీని పిలిచిన ప్రభుత్వం, అదే చట్టసభలో భాగమైన కౌన్సిల్‌ను ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. కౌన్సిల్‌లో చంద్రబాబు అవినీతిని సభ్యులు కడిగిపారేస్తారనే భయంతోనే బాబు ఈ నిర్ణయం తీసుకున్నారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో ఎవరూ రాజధానిని మార్చకుండా చట్టం తెస్తామన్న చంద్రబాబు వ్యాఖ్యలపై జగన్ స్పందిస్తూ.. అసెంబ్లీలో చట్టసవరణలు చేసే అధికారం సభకు ఉంటుందన్న విషయం బాబుకు తెలియదా అని ప్రశ్నించారు. తన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల్లో సానుభూతి పొందడానికే చంద్రబాబు ఇటువంటి విన్యాసాలు చేస్తున్నారని, ఆయన అసలు రంగు ప్రజలందరికీ తెలుసని జగన్ స్పష్టం చేశారు. అమరావతి విషయంలో చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తప్పుబడుతూ జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రం రాజధాని అమరావతిపై మరోసారి అక్కసు వెళ్లగక్కారు. పార్లమెంట్‌లో రాజధాని అమరావతిపై కీలక చర్చ జరిగే సమయంలో తాడేపల్లి ప్యాలెస్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మావిగన్ ప్లాన్-బి అంటూ ఏపీ రాజధానిపై మరోసారి జగన్ గందరగోళ ప్రకటన చేశారు. ఏపీ కోసం ప్రాక్టికల్‌గా ఆలోచించే వారికి మాత్రమే తాను చెప్పేది అర్థమవుతుందని అన్నారు. ప్లాన్-బి ప్రకారం విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు ప్రాంతాలను కలిపి రాజధాని చేయాలని జగన్ అన్నారు. దీనికి మావిగన్ అని పేరు పెట్టాలన్నారు. అమరావతికి పెట్టే రూ. 2 లక్షల కోట్లలో 10 శాతం పెడితే మావిగన్ భవిష్యత్తులో మంచి నగరం అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుపట్టారు వైసీపీ అధినేత. రాష్ట్ర రాజధాని అనేది పూర్తిగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశమని చెప్పుకొచ్చారు.

# విద్యాశాఖపై లోకేశ్ సమీక్ష...

**మొదటిపేజీ తరువాయి**

ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని, కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో, అభ్యసన ఫలితాలను మెరుగుపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా 9వ తరగతి విద్యార్థులకు క్లిక్కర్ ఆధారిత విధానాన్ని అమలు చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నారు.

**మధ్యాహ్న భోజనం, లీప్ యాప్‌పై దృష్టి**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతపై మంత్రి లోకేశ్ ప్రధానంగా దృష్టి సారించారు. ఈ విషయంలో ఎలాంటి ఫిర్యాదులకు తావివ్వకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దీనిపై అధికారులు స్పందిస్తూ, సోమవారం నుంచి లీప్ యాప్ ద్వారా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తున్నామని మంత్రికి వివరించారు. మంగళవారం నాటికి 6,719 పాఠశాలల నుంచి అభిప్రాయాలు సేకరించినట్లు తెలిపారు. ఈ ఫీడ్‌బ్యాక్ సేకరణ ప్రక్రియను పూర్తిగా ఆటోమేషన్ చేయాలని లోకేశ్ ఆదేశించారు. లీప్ యాప్ వినియోగంపై తల్లిదండ్రుల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. పాఠశాలల అభివృద్ధిలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల పాత్ర చాలా కీలకమని, అభ్యసన ఫలితాల మెరుగుదలలో వారిని భాగస్వాములను చేయాలని అభిప్రాయపడ్డారు.

**క్లిక్కర్ విధానం, స్టూడెంట్ కిట్లపై సమీక్ష**

నూతన సాంకేతికతను విద్యారంగంలో వినియోగించడంపై సమావేశంలో చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న క్లిక్కర్ ఆధారిత పునశ్చరణ విధానంపై తల్లిదండ్రుల నుంచి సానుకూల స్పందన వస్తోందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన లోకేశ్, తొలుత రాష్ట్రవ్యాప్తంగా 9వ తరగతి విద్యార్థులందరికీ ఈ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. ఆ తర్వాత దశలవారీగా ఇతర తరగతులకు విస్తరించాలని సూచించారు. మరోవైపు, ఇరాన్ యుద్ధం కారణంగా పెట్రోలియం ఆధారిత ఉత్పత్తుల లభ్యత తగ్గడంతో స్టూడెంట్ కిట్లపై ప్రభావం పడుతోందని అధికారులు వివరించారు. అయితే, విద్యార్థి మిత్ర కిట్ల నాణ్యత విషయంలో పూర్తిస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు.

**ఆటిజం సెంటర్లు, ఖాళీల భర్తీ**

సమాజంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని లోకేశ్ తెలిపారు. ఇందులో భాగంగా ఆటిజం సపోర్ట్ సెంటర్ల ఏర్పాటుపై సమీక్షించారు. ఫేజ్-1 కింద చినకాకాని, బాపట్లలో నిర్మాణం పూర్తయిన కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని నిర్ణయించారు. ఫేజ్-2 కింద ఈ ఏడాది జూన్ నాటికి 28 కేంద్రాలు, నవంబర్ నాటికి 95 కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు. ఈ కేంద్రాల నిర్వహణకు నిమ్హాన్స్ (చీ×వీనాూచీూ) వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల సహకారంతో మానసిక వైద్యులు, కౌన్సిలర్లకు శిక్షణ ఇప్పించాలని మంత్రి ఆదేశించారు. కేజీబీవీ అడ్మిషన్లు, 1095 బోధనేతర, 277 బోధన సిబ్బంది నియామక ప్రక్రియలపైనా సమావేశంలో చర్చించారు.

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No./2023/87888



# వేంపెంట గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ

**పాములపాడు ఏప్రిల్-1 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొని, ఇంటింటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీ నెలా ఒకటో తేదీననే పింఛన్లను అందించడం, ఒకటో తేదీ సెలవు అయితే అంతకు ముందు రోజే పింఛన్లను అందించడం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడ ఏ విధమైన లోటు లేకుండా పింఛన్లను అందిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3వేల పింఛను రూ.4వేలకు





దివ్యాంగుల పింఛను రూ.6000, మిగిలినవారికి సైతం రూ.10వేలు, రూ.15వేల వరకూ కూటమి ప్రభుత్వం పెన్షన్లను పెంచిందన్నారు. స్పౌజ్ పింఛన్లు వెంటనే అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు వాలంటీర్లు లేకుండా పింఛన్లను లబ్ధిదారులకు అందించడం అసాధ్యం అంటూ దుష్ప్రచారం చేశారని,అయితే వాలంటీర్లవ్యవస్థతో సంబంధం లేకుండా ఒకటవ తేదీ మధ్యాహ్నంలోపే లబ్ధిదారులందరికీ పింఛన్లను విజయవంతంగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా 33 వేల కోట్ల రూపాయలను పింఛన్ల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పింఛన్ల పంపిణీలో పాల్గొనడం అంటే పేదల సేవలో పాల్గొనడమే అని పేర్కొన్నారు. 60 ఏళ్లు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్లను త్వరలోనే అందిస్తారని తెలిపారు. ప్రజల్ని కలుసుకొని పింఛన్లను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, గ్రామ సచివాలయం సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కాళ్లలో రక్తనాళాల బ్లాకేజ్‌కు నిర్లక్ష్యం ప్రాణాంతకం

## పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్‌పై యశోద హాస్పిటల్స్ నిపుణుల హెచ్చరిక -ఆలస్యమైతే కాళ్లు తొలగించే పరిస్థితి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 1)**
గుండె రక్తనాళాల్లో బ్లాక్స్ ఏర్పడితే గుండెపోటు వస్తుందని తెలిసిన విషయమే. అయితే, కాళ్లకు రక్తాన్ని సరఫరా చేసే నాళాల్లో కూడా ఇలాంటి అడ్డంకులు ఏర్పడవచ్చని, దీనిని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని యశోద హాస్పిటల్స్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ రాజు హెచ్చరించారు.
ఈ సందర్భంగా ఆయన ( పీఏడి) గురించి వివరించారు. శరీరంలోని రక్తనాళాల్లో కొవ్వు, కాల్షియం పేరుకుపోవడం వల్ల నాళాలు ఇరుకుగా మారి రక్తప్రసరణకు ఆటంకం కలుగుతుందని చెప్పారు. గుండెలో ఇది




కరోనరీ ఆర్టరీ డిసీజ్‌గా, కాళ్లలో జరిగితే పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్‌గా పిలుస్తారని తెలిపారు.
ఈ వ్యాధికి ముఖ్య లక్షణాలుగా నడిచేటప్పుడు పిక్కలు, తొడలలో నొప్పి రావడం, విశ్రాంతి సమయంలో కూడా పాదాల్లో తీవ్రమైన నొప్పి ఉండడం, చివరికి పాదాలు నల్లబడటం వంటి పరిస్థితులు ఉంటాయని పేర్కొన్నారు.
ప్రత్యేకంగా డయాబెటిస్ ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మధుమేహ రోగుల్లో సుమారు 30 శాతం మందికి ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని, చికిత్స ఆలస్యం అయితే వేళ్లు, పాదాలు లేదా మోకాలి వరకు కాళ్లు తొలగించాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.
దీనిని గుర్తించడానికి యాంకిల్ బ్రాచియల్ ఇండెక్స్ (ఏబిఐ), సిటీ యాంజియోగ్రామ్ వంటి ఆధునిక పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గుండెకు చేసే విధంగానే కాళ్ల రక్తనాళాలకు కూడా బైపాస్ సర్జరీ, బెలూన్ యాంజియోప్లాస్టీ వంటి చికిత్సల ద్వారా రక్తప్రసరణను పునరుద్ధరించవచ్చని వివరించారు.
లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా కాళ్లను, ప్రాణాలను కాపాడుకోవచ్చని నిపుణులు సూచించారు.

# భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలి:యు.టి.యు.సీ

**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 01,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజున31 మార్చి 2026న అసిస్టెంట్ లేబర్ కార్యాలయం లో ఉప కార్మిక కమిషనర్ కే. వెంకటేశ్వర్లు ఆఫీసర్ వారికి ఇవ్వడం జరిగింది యు టి యు సి కర్నూలు జిల్లా కమిటీ నుండి భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికులకు 1మార్చి 2026న జీవో.నెంబర్.6 ద్వారా లేబర్ కమిషనర్ కార్యాలయం నుండి నాలుగు సంక్షేమ పథకాలు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేయడం జరిగింది అయితే భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికులు ప్రమాదపు పనులు చేసే పనులు ఎక్కువగా ఉన్నాయి 2009 ప్రథమంగా సంక్షేమ బోర్డుస్కీం ప్రారంభంలో అనేక సంక్షేమపథకాలు అమలు జరిగాయిఅందువలన ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే వాటికి సంబంధించిన జి.ఓ.6 లో పథకాలు చాలావరకు లేవు అందువలన కింద తెలియపరుస్తున్న పథకాలు అన్ని అమలు చేయాలని కోరడమైనది.2009 లో




ఏ పథకాలుఉన్నాయో వాటన్నింటిని అమలు చేయాలని కోరుతున్నాం గత ఐదు సంవత్సరాల క్రితం నుండి పెండింగ్ లో ఉన్న దాదాపు 41 వేల క్లెయిమ్స్ ను పూర్తిగా అమలు చేయాలని పథకాలకు వయోపరిమితిని పెట్టారు వయసు నిమిత్తం లేకుండా లేబర్ కార్డు ఉంటే చాలు అమలు చేయాలి కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ అమలు చేయాలి ధరలు కనుగుణంగా పరిహార చెల్లింపు పెంచాలిఅదేవిధంగా లేబర్ కార్డు తీసుకొని సమయంలో అప్డేట్ పేరు మీదగా చాలామందికి ఆధార లింకు కాకుండా కార్డు అనర్హులుగా చూపిస్తున్నది ఇది లేబర్ కమిషనర్ కార్యాలయం సెంట్రల్ ఆఫీసులో సాఫ్ట్వేర్ మార్చడం అప్డేట్ సమస్య పరిష్కారం అవుతాది చాలామంది లేబరు కార్డులు చేయించుకోవడానికి వీలుంటుందని దేనికి సంబంధించిన సమస్య పరిష్కరించాలని వినత పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో యు.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షులు ఏ.ఆనంద్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. స్వామి, నాయకులు మునిస్వామి, అయ్యస్వామి, అయ్యన్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. తక్షణం సమస్య పరిష్కరించాలని నాయకులు కోరడం జరిగింది

# ఓర్వకల్లు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఇంజనీరింగ్ అసిస్టెంట్ మృతి



**ఓర్వకల్లు ప్రతినిధి ఏప్రిల్01,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వకల్లు మండలం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కన్న మడకల గ్రామంలో సచివాలయం లో పనిచేస్తున్న గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ రంగస్వామి ద్విచక్ర వాహనంపై ఓర్వకల్లు నుంచి కర్నూలు వైపు వెళ్తుండగా, ఎయిర్పోర్ట్ ఆపోజిట్ కర్నూలు వైపు వెళు తుండగా వెనుక నుంచి వచ్చిన కారు క్రాస్ చేయబోయి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రంగస్వామి అక్కడికక్కడే మృతి చెందారు కారు అతివేగంగా రావడం వలన ఈ ప్రమాదం జరిగిందని హైవేపై వెళు తున్న వారు చెప్పడం జరిగింది కారుడైవర్ అతివేగంతో జరిగిన ప్రమాదమని అక్కడ ఉన్న వ్యక్తులు చెప్పిన సమాచారం

# గ్రామ సచివాలయంలో సర్పంచ్, వార్డు నెంబర్లుకు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు ఘన సత్కారం



**పాణ్యం ప్రతినిధి,01,ఏప్రిల్ (ప్రజారిపబ్లిక్ న్యూస్)** మండలం తమ్మరాజుపల్లి గ్రామ సచివాలయంలో పదవీ విరమణ చేసిన మాజీ సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు సచివాలయ సిబ్బంది ఘనంగా సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూలమాలలు, శాలువాలతో వారికి సన్మానం చేశారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విజయ గౌరీ మాట్లాడుతూ, గత ఐదేళ్లలో ప్రభుత్వం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. సచివాలయ వ్యవస్థ, రైతుల కోసం ఏర్పాటు చేసిన ఆర్బికే కేంద్రాలు, సిమెంట్ రోడ్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు వంటి అభివృద్ధి పనులు గ్రామ ప్రగతికి దోహదపడ్డాయని అన్నారు.గ్రామ పరిశుభ్రతలో సానిటరీ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని ఆమె పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ తరఫున ఎవరికి అవకాశం వచ్చినా పార్టీ బలోపేతానికి కృషి చేసి, పాణ్యం మండలంలో భారీ మెజారిటీతో గెలుపొందాలని ఆమె ఆకాంక్షించారు.సచివాలయ సిబ్బంది తమ బాధ్యతాయుతమైన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం గర్వకారణమని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే స్పందించి సేవలు అందించాలని వారు కోరారు.

# పాణ్యం మండల కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**పాణ్యం, ప్రతినిధి, ఏప్రిల్,01(ప్రజారిపబ్లిక్ న్యూస్)** పాణ్యం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలోని డాక్యుమెంట్ రైటర్లు జిల్లా కలెక్టర్ ను చూసి తమ దుకాణాలను వదిలి వెళ్లిపోవడంతో, సంబంధిత దుకాణాలను సీజ్ చేయించాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్.మండల కేంద్రంలోని సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక అవసరాల పిల్లల శిక్షణ కేంద్రాన్ని భవిత సెంటర్ ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా. భవిత సెంటర్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం, పిల్లల హాజరు శాతం తక్కువగా ఉండడం, సరైన వసతులు కల్పించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ఐఈ రిసోర్స్ పర్సన్‌లు శివ సాయి ప్రసాద్, సంపూర్ణ రాజ్‌ల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ మండలంలోని అంగన్వాడి కేంద్రాలు (4, 5)ను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు నమోదు శాతాన్ని పరిశీలించి, హాజరు పెంపుపై అవసరమైన సూచనలు చేసిన జిల్లా కలెక్టర్.అలాగే వంటగదిలోని ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా పాటించాలని అధికారులను సూచించిన జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో తహశీల్దార్,జె శివశంకర్ రెడ్డి,ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ.శ్రీ.శ్రీ మాత సుంకులా పరమేశ్వరి దేవి వార్షికోత్సవ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి





**కల్లూరు ప్రతినిధి, ఏప్రిల్ 01,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
కల్లూరు అర్బన్ 35వ వార్డు నందు శ్రీశ్రీశ్రీ సుంకుల పరమేశ్వరి మరియు గద్దెరాళ్ల మారెమ్మ మాత వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని స్వయంగా ప్రారంభించి భక్తులకు వడ్డించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి,ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గద్దెరాళ్ల మారెమ్మ దేవాలయ భజన బృందం వారు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేసిన, వడ్డెర సంఘం అధ్యక్షుడు పి. చిరంజీవి



**గుత్తి ఏప్రిల్ 01 (రిపబ్లిక్ న్యూస్)**గుత్తి పట్టణం గుత్తి ఆర్ఎస్ 25వ వార్డు చెందినటువంటి వడ్డె పెద్ద రాజు, గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో, బాధపడుతూ బుధవారం మరణించాడు, విషయం తెలుసుకున్న సూర్యవంశం వడ్డెర రాజుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు పిట్ల చిరంజీవి సంఘ సభ్యులు కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మానవత్వ ధృప్తంతో 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమానికి ఒడియా రాజుల సంఘం అధ్యక్షులు చిరంజీవి ఉపాధ్యక్షుడు వెంకట్ రాముడు, వెంకటేష్,మునిసి,తదితరులు పాల్గొన్నారు

# గోరుమానుకొండ తాండగ్రామ సర్పంచ్ కుఘనంగా సన్మానం



**బేతంచెర్ల ప్రతినిధి, ఏప్రిల్ 01,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల మండలం గోరుమానుకొండ తాండా గ్రామంలో గ్రామ సర్పంచ్ ఐన వెంకటేశ్వర్లు పదవీ విరమణ సందర్భశీగా గ్రామంలోనీ YSRCP సభ్యులు జయుడు నాయక్ ,హేమ్లా నాయక్ మరియు గ్రామ ప్రజలు అందరు కలిసి ఘనంగా సర్పంచ్ నీ సత్కారిశీచడశీ జరిగినది గ్రామ ప్రజలు ఆయనకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది

## పేదల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం





**చిప్పగిరి, ఏప్రిల్,1,(రిపబ్లిక్ న్యూస్)** పేదల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని సొసైటీ చైర్మన్ కొండా రామాంజనేయులు తెలిపారు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం లబ్ధిదారులకు అందజేశారు, చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దిశా నిర్దేశం మేరకు రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ జరుగుతు ఉన్నాయి అని ,ఆలూరు నియోజకవర్గం వైకుంఠం జ్యోతి వైకుంఠం శివప్రసాద్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు సమానంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి గోవిందరాజులు, బోగేష్ స్వామి, జనార్దన్ స్వామి, దేవరగట్టు ఆలయ కమిటీ డైరెక్టర్ దేవక్క గారి జయన్న, తదితరులు పాల్గొన్నారు

## భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి మండల శాఖ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి.



**గుత్తి ఏప్రిల్ 01( రిపబ్లిక్ న్యూస్)** గుత్తి పట్టణంలోని గాంధీ కూడలిలో భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి గుత్తి మండల శాఖ ఆధ్వర్యంలో వేసవిలో గుత్తి కి వచ్చే గ్రామ ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు మజ్జిగ పాకెట్స్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా గుత్తి మండల శాఖ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ ఎం. వి. రమణ మాట్లాడుతూ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలని ప్రతి నిత్యం చేస్తూ ముందుకు వెళ్ళు చుంటామని, సాయి బోదించిన మార్గం సత్యం, ధర్మం, అహింసా, ఎదుటి వారిని ప్రేమించడం వంటి వాటిని అందరూ పాటించాలని, సత్య సాయి బాబా వారు ఈ ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నీటి సౌకర్యాలు కలిపించారాని అటువంటి సేవా దృక్పధం కలిగిన సాయి ప్రపంచములో ఎందరికో ఆదర్శం అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు టీచర్ శ్రీ సీతా మహాలక్ష్మి గారి వర్ధంతి రోజున ఇలా ఆమె సత్య సాయిబాబా వారికి సేవలను కూడా కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండలం భగవాన్ సత్య సాయిబాబా సేవా సమితి గుత్తి మండలం కన్వీనర్ ఎం. వి. రమణ, సమితి సభ్యులు వసుందరమ్మ, దేవేంద్రప్ప దంపతులు, గుత్తి కోట విజయభాస్కర్, ఎన్. రాజేంద్ర కుమార్, ఎ.భారతి, ఎ. శ్రీదేవి, వి. కృష్ణ ప్రియ, కే. శ్రీనివాస్, శివ, తదితరులు పాల్గొన్నారు.ఎ

## జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



**మంత్రాలయం, ఏప్రిల్, 2,(రిపబ్లిక్ న్యూస్ ):**
గత ఫిబ్రవరి నెలలో 10 11 12 తేదీలలో కర్నూల్ అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంత్రాలయం విద్యార్థులు చిన్న నాగయ్య మూడు గోల్డ్ మెడల్స్ 120కేజీ సబ్ జూనియర్ కేటగిరిలో, నరసింహ 53 కేజీ కేటగిరిలో గోల్డ్ మెడల్, వినయ్ 64 కేజీల కేటగిరిలో సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది అమరావతి పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు సెలక్షన్స్ లిస్టులో బంగారు రజిత పథకాలు సాధించడం మూలంగా ముగ్గురు విద్యార్థులు జాతియ స్థాయికి ఎంపిక అవ్వడం జరిగిందని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బసవరాజు తెలిపారు, ఈ ముగ్గురు విద్యార్థులు ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు రాజస్థాన్లోని ఉదయపూర్ లో జరిగే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొన్న పోతున్నారు ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గోపాల్ , సుల్తానా అనురాధ, ఉమామహేశ్వరి, పద్మావతి , శివశంకర్, హరి, రాజేష్, పాపన్న, రామకృష్ణ, రవీంద్ర, నరసింహారాజు పాల్గొనడం జరిగింది

## ఇంటి వద్దకే ఎన్టీఆర్ పెన్షన్లు

### టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరి కోట సాలెం



**ఎమ్మిగనూరు, ఏప్రిల్, 1,(రిపబ్లిక్ న్యూస్ )**ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాలతో పట్టణ ఎస్సీ కాలనీ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఏప్రిల్ ఒకటో తారీఖున ఉదయమే పంపిణీ చేయడం జరిగింది పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ అంబేద్కర్ మరియు కోపరేటివ్ టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరి కోట షాలేము మరియు సచివాలయ సిబ్బంది మరియు వార్డు ఉపాధ్యక్షులు కనకే నాగరాజు టిడిపి వార్డు సభ్యులు వై సూర్యనారాయణ మరియు చిన్న రంగన్న బాలరాజు సుదర్శనము తదితరులు పాల్గొన్నారు

# పాములపాడు మండలంలోని బాధితులకు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య









**. పాములపాడు ఏప్రిల్ 1 రిపబ్లిక్ న్యూస్:-**
మొదట పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామ పొలిమేరలో ఉన్న శ్రీశ్రీశ్రీ జంబులా పరమేశ్వరి, సుంకులా పరమేశ్వరి, మారెమ్మతల్లి అమవార్ల గుడి ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య పాల్గొనడం జరిగింది.
అనంతరం:-నిరుపేద కుటుంబాలు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు కూటమి నాయకులతో కలిసి నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య పంపిణీ చేయడం జరిగింది.
పాములపాడు మండలంలోని,ఇస్కాల గ్రామానికి చెందిన ఎర్వ శ్రీనివాస్ రెడ్డి కి 23,200/-రూపాయలు, అల్య సరస్వతి కి 50,000/-రూపాయలు, మంగిలి విజయకుమార్ కి 35,000/-రూపాయలు, మహాలక్ష్మి కి 35,000/-రూపాయలు, ఎర్రగూడూరు గ్రామానికి చెందిన జీ.వి.రిషికేశ్(తండ్రి జీ.వి. నాగయ్య) కి 7,07,389/-రూపాయలు, మద్దూరు గ్రామానికి చెందిన సుదర్శన్ రావు కి 1,22,220/- రూపాయల చెక్కులను ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, పాములపాడు సొసైటీ చైర్మన్ సి.గోవిందు,ఎర్రగూడూరు చెల్లె.హరినాథ రెడ్డి, శివ శంకర్ స్వామి, లింగాల సర్పంచ్ పూజల మల్లేశ్వర్ రెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధులు జీ.వి.నాగయ్య, కలబండి.అంకన్న, సోషల్ వర్కర్ కలబండి.నాగరాజు, లాయర్ బతుకులయ్య, ఎర్వ నాగలక్ష్మి రెడ్డి, మద్దూరు తిమ్మారెడ్డి, ఎం.రాజశేఖర్, కురవ లింగస్వామి, కె.చిన్న వెంకటరెడ్డి, రమణరెడ్డి, ఎం.చిన్నస్వామన్న, నూర్ అహ్మద్, గొల్ల శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ రవీంద్ర, పిఏ-మద్దిలేటి, కూటమి మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# తెలుగుదేశం పార్టీ సర్పంచ్ లను సన్మానించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుత్తి ఏప్రిల్ 01 (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి పట్టణం న తెలుగుదేశం పార్టీ సర్పంచ్ లను బుధవారం ఘనంగా సన్మానించిన స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ 5 గ్రామాలకు చెందిన సర్పంచులు గ్రామంలో చాలా సేవలందించారు వారిని సన్మానించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గుంతకల్లు నియోజకవర్గం కూటమి ప్రభుత్వం నుంచి కౌన్సిలర్స్,సర్పంచులు, ఎంపిటిసిలు,జడ్పిటిసిలను అఖండ మెజారిటీతో గెలిపించుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఒక కానుక ఇవ్వాలని సూచించారు అనంతరం సర్పంచులు మాట్లాడుతూ మమ్మల్ని సర్పంచ్ గా గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా



కృతజ్ఞతలు తెలియజేశారు, మమ్మల్ని గుర్తించే సన్మానించడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో మా వంతు కృషి చేస్తామని తెలియజేశారు

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

పలు వార్డులలో ఇంటింటి కి తిరిగి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్



జబ్బర్ మియా, పట్టణ అధ్యక్షుడు ఎం.కె చౌదరి,జిల్లా ఉపాధ్యక్షుడు బద్రి వలీ,వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ సూర్య ప్రతాప్, మండల అధ్యక్షుడు లక్ష్మీ రంగయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీనివాసులు, సర్పంచ్



భరత్,సర్పంచ్ చిదంబర, సర్పంచ్ రామలింగమయ్య, మాజీ కౌన్సిలర్ సుంకన్న,డీలర్ వీరన్న గౌడ్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి, రైటర్ రామకృష్ణ,కె.బి రామకృష్ణ, వేణు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## మంగంపేటలో నూతన సీతారామ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన





**ఓబులవారిపల్లి ఏప్రిల్ 1 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లె మండలం మంగంపేట పంచాయతీ ఆర్ఆర్ 5 లో నూతన సీతారామ ఆలయ నిర్మాణం కొరకు బుధవారం శంకుస్థాపన జరిగినది, కూడా చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపానంద రెడ్డి, మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగినది, ముందుగా మంగంపేట దళిత వాడకు చెందిన గ్రామస్తులు, మరియు ఆలయ కమిటీ, ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మి సుబ్బయ్య కార్యదర్శి మోడీ శివయ్య లు రూపానంద రెడ్డికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కి స్థానిక తెలుగుదేశం నియోజకవర్గ నాయకులు కల్లా చలపతి,అనుమల కొండ చంద్రమోహన్ తల్లం రమణారెడ్డి,లకు శాలువలు కప్పి పూలదండలు వేసి ఘనంగా సత్కరించడం జరిగినది అనంతరం పువ్వులతో వారికి స్వాగతం పలికారు సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఐకమత్యం భక్తిశ్రద్ధలతో రాములోరి గుడి నిర్మాణం భక్తిశ్రద్ధలతో నిర్మించాల్సి
ఉందని రూపానంద రెడ్డి అన్నారు ఏపీ ఎం డి సి డేంజర్



జోన్ లో భాగంగా నిర్వాసిత గ్రామమైన మంగంపేట దళితవాడకు చెందిన ప్రజలు ఈ ఆర్ఆర్ 5 లో నూతన గ్రామాన్ని నిర్మించుకోవడం లో ముందుగా దేవాలయ నిర్మాణం ప్రారంభించడం సంతోషంగా ఉందని ఈ సీతారామ ఆలయ నిర్మాణం కొరకు నా వంతు సాయం చేస్తానని రూపానందరెడ్డి గ్రామస్తులకు హామీ ఇచ్చారు
గ్రామంలో మౌలిక సదుపాయాలు గ్రామ అభివృద్ధి దేవాలయ నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా అన్ని విధాల ప్రభుత్వం పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉందని నూతన దేవాలయాల నిర్మాణం కు కూటమి అండగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కల్లా చలపతి,అనుమల కొండ చంద్రమోహన్ తల్లెం రమణారెడ్డి,గునిపాటి వేణు, గల్లా నారాయణ,జనసేన నాయకులు లావులూరి చరణ్, రాజ,తదితరులు జనసేన నాయకులుఏ పి యం డి సి సాయికృష్ణ ,వై సి పి నాయకులు గుత్తి హరినాధరెడ్డి కౌలురి యానాదిరెడ్డి కౌలూరి మధుసూదనరెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మి సుబ్బయ్య కార్యదర్శి మోడీ శివయ్య స్థానిక గ్రామ సర్పంచ్ సుధా మరియు గ్రామ వార్డు సభ్యులు గ్రామస్తులు కూటమి నాయకులు కార్యకర్తలుపెద్ద సంఖ్యలో కార్యక్రమం లో పాల్గొన్నారు పార్టీలకు అతీతంగా గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని దళితువాడ గ్రామ ప్రజలకు సంఘీభావాన్ని సంతోషాన్ని వ్యక్తం చేశారు

రిపబ్లిక్

గురువారం2 ఏప్రిల్ 2026

## సర్పంచ్ లను సత్కారించిన వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి,



**గుత్తి ఏప్రిల్ 01 (రిపబ్లిక్ న్యూస్)**

గుత్తి మండలంకు సంబందించిన వైస్సార్సీపీ గ్రామ సర్పంచ్ ల 5 సంవత్సరాల పదివి కాలం ముగింపు సందర్భంగా గుత్తి పట్టణం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు వైస్సార్సీపీ గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామి రెడ్డి ఆదేశాలు మేరకు ముఖ్య అతిధిగా వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి హాజరై గ్రామ సర్పంచ్లు అబ్బే దొడ్డి. మిట్టు లావణ్య. బస్నేపల్లి. షేక్ మహబూబ్ బి.బస్నేపల్లి తండా.సుశీలమ్మ బేతాపల్లి.పెరిమెళ్ళ చిన్నఆంజనేయ, బ్రాహ్మణపల్లి, ఎన్ సుమలత, చెర్లోపల్లి . ఏ వెంకటేష్,ధర్మపురం. ఎం చంద్ర.ఈసు రాళ్ల పల్లి. ఏ వాసుదేవరెడ్డి, జక్కల చెరువు.వై సుహాసిని. కరిటికొండ.రమేష్ బాబు కొత్తపేట.మస్తాన్ లచాన్పల్లి. ఎం గోపాల్ మాముదూరు. ఎం రత్నమ్మ పి ఎర్రగుడి.పాపన్న పెద్దొడ్డి. బొజ్జి రెడ్డి లక్ష్మీదేవి టీ కొత్తపల్లి. ఎన్ రాజేశ్వరి తొండపాడు. రుక్మిణమ్మ తురకపల్లి. సుందరమ్మఊటకల్లు. లహరి వన్నె దొడ్డి. లక్ష్మీదేవి సర్పంచులకు పూలమాలలు వేసి, షాల్వాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి గుత్తి పట్టణ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,ఎంపీపీ విశాలాక్షి,రైతు సంఘం బాబురావు యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు సుబ్బా రెడ్డి, సుభాష్ రెడ్డి,రంగస్వామి, రమణ, నారాయణ రెడ్డి, కొత్తపేట రాము, రాజశేఖర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి,శివ,వర్ధరాజులు,సీవీ రంగారెడ్డి,జగదీష్ జయరాముడు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముక్కా వరలక్ష్మి



**ఓబులవారిపల్లి ఏప్రిల్ 1 రిపబ్లిక్ న్యూస్**

రైల్వే కోడూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్యారడైజ్ కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగినది, కూడా చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి షాప్ ప్రారంభించారు షాపు యజమాని కోటేశ్వర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆమె ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పట్టణంలో కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభమవడం అభివృద్ధికి సూచిక అని, యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్యారడైజ్ కేఫ్ విజయవంతంగా కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు. కొత్త వ్యాపారాలు ప్రారంభించడం వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తోందన్నారుఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం టీకా తప్పనిసరి

### - జిల్లా వైద్యాధికారి వెంకటరమణ

### నారాయణపురం గిరిజన ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ



**బండి ఆత్మకూరు ,ఏప్రిల్ 1, (రిపబ్లిక్ న్యూస్ ):-** గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన హెచ్ పి వి టీకా జిల్లాలోని 14 సంవత్సరాల వయసు గల బాలికలు తప్పనిసరిగా వేయించుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ సూచించారు. బుధవారం ఆయన మండలంలోని నారాయణపురం గిరిజన ఆస్పత్రిని తనిఖీ చేసి అందులోని రికార్డులను పరిశీలించారు. కాన్పుల గదిని పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కడికి వెళ్లినా గర్భిణీ స్త్రీలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఒక ఐడి నంబర్ కేటాయించి ఆ నెంబర్ ఆధారంగా నమోదు ఆమె ఆరోగ్య పరిస్థితులు తెలిసే విధంగా ప్రత్యేకంగా నమోదు చేస్తున్న (ఆభ) రికార్డును తనిఖీ చేశారు. ఆయన వెంట ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావు నాయక్ ఉన్నారు. అప్పటికే హాస్పిటల్ లో ఇద్దరు గర్భిణీ స్త్రీలు చికిత్స పొందుతున్నారు. దీంతో ఆయన వారితో మాట్లాడి వారికి అందిస్తున్న చికిత్స గురించి డాక్టర్ దినేష్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. కాగా ఏడవ కాన్పు కోసం హాస్పిటల్ కి వచ్చిన గర్భిణీకి (గిరిజన మహిళ) జిల్లా వైద్యాధికారి రూ.2 వేలు ఆర్థిక సాయం అందించారు. తర్వాత ఆయన నారపరెడ్డి కుంట గిరిజన గూడెంలో జరుగుతున్న మీ ఇంటికి మీ డాక్టర్ సర్వేను పరిశీలించారు. అక్కడి సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం సర్వేలో ఏలాంటి విషయాలు ప్రజల నుంచి తీసుకుంటున్నారు.. వారికి ఏవిధమైన వైద్యం అందిస్తారని ఆయన వారిని ప్రశ్నించారు. దీంతో మీ ఇంటికి మీ డాక్టర్ ప్రోగ్రామ్ వైద్య సిబ్బంది ఈ ప్రోగ్రాం ద్వారా ప్రజలకు అందించే వైద్య సేవల గురించి జిల్లా వైద్యాధికారికి వివరించారు.

# అంబేద్కర్ నగర్లో వృద్ధాప్య పింఛన్ పంపిణీ

## పులేల రమేష్ బాబు.





**ఓబులవారిపల్లి ఏప్రిల్ 1 రిపబ్లిక్ న్యూస్.**

మండల కేంద్రం రైల్వే కోడూరు అంబేద్కర్ నగర్లో బుధవారం వృద్ధులకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయడం జరిగినది ఈ పింఛన్లు రాష్ట్ర ఏపీజీబీ మరియు బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పులేల రమేష్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వృద్ధులకు సకాలంలో పెన్షన్లు చేయడం వృద్ధుల ఆనందానికి అవధులు లేకుండా ఉన్నాయని ఆయన అన్నారు ఒకటో తారీఖున ఆదివారం వస్తే 31 శనివారం రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వ గొప్పదనం అన్నారు ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకొని పార్టీకి ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు అంబేద్కర్ నగర్లో 69 మందికి రైల్వే కోడూరు లోని ఐదు సచివాలయాల్లో 2700 మందికి తిరుపతి జిల్లాలో 2.65 లక్షల మందికి రాష్ట్రం మొత్తం మీద సుమారు 65 లక్షల మందికి పెన్షన్ కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తుందని అవాతాతలు అందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారన్నారు దేశంలో ఏ ప్రభుత్వం చేయని రీతిగా ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఈ వృద్ధాప్య పెన్షన్ కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహిస్తుందన్నారు ఆంధ్రప్రదేలా నిర్భయంగా జీవిస్తున్న వృధా పెన్షనర్స్.

ఆంధ్రప్రదేలా వృద్ధా పెన్షనర్స్ ఆనందానికి అవధులు లేవు ఈరోజు అంబేద్కర్ నగర్లో 69 పెన్షన్స్ పంచి కోడూరు లోని ఐదు సచివాలయంలో 2700 ఫంక్షన్స్, తిరుపతి జిల్లాలో 2.62 లక్షల పెన్షన్స్ రాష్ట్రం మొత్తంలో రమారమి 65 లక్షలు ఫంక్షన్స్ ఇస్తున్నారు, భారతదేశంలో ఎక్కడ కూడా కనివిని ఎరుగని రీతిలో ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఫంక్షన్స్ కార్యక్రమం ఎక్కడ జరగడం లేదు ఒకటో తారీఖున తప్పనిసరిగా పెన్షన్స్ ఇవ్వడం జరుగుతుంది అంతేకాదు ఒకటో తారీఖున ఏ పండుగలు వచ్చిన, ఆదివారం, వచ్చిన ఉద్యోగస్తులకు సెలవు దినాలు వచ్చిన, వాటికి ముందు రోజే ఈ పెన్షన్ కార్యక్రమం జరుగుతూ ఉంది ఈ విధంగా యావత్ భారతదేశం లో ఎక్కడా కూడా వృద్ధా పెన్షన్స్ జరగడం అనేది లేనేలేదు ఇది గ్రహించిన ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ సంతోషానికి అవధులు లేవు అని ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ (ఎ పి జి మరియు బి సి)స్టేట్ డైరెక్టర్ పులెల రమేష్ బాబు అన్నారు

## పంచాయతీకి పెరిగిన ఆదాయం

### సర్పంచ్ టి భీమయ్య





**మంత్రాలయం, ఏప్రిల్, 1,(రిపబ్లిక్ న్యూస్ ):**మంత్రాలయం నియోజకవర్గం మంత్రాలయం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, ఇన్చార్జ్ ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంత మరియు ప్రతిరోజు మార్కెట్ వేలం నిర్వహించారు. బుధవారం కార్యాలయం వద్ద ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గతేడాది కంటే ఈ సంవత్సరం వేలం పాటల ద్వారా అదనంగా రూ.2,11,000 ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు. గురువారం(వారం )సంత మార్కెట్ మాణిక్యం నరసయ్య రూ.1,26,000కు, ప్రతీరోజు మార్కెట్ వేలాన్ని రాంపోగు సల్మాన్ రూ.2,70,000 లకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మద్రి కయ్యున్, మద్రి దావీదు, రాంపోగు రవి కుమార్, రాంపోగు మోహన్ తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న సచివాలయ ఉద్యోగి

### బెంగుళూరు వెళ్లి అనారోగ్యంతో ఉన్న బాలుడికి పెన్షన్ అందజేత



**రిపబ్లిక్ సంక్షేమం, ఏప్రిల్ 01,పెద్దవడుగూరు**

విధి నిర్వహణలో నిబద్ధతను,ఆపదలో ఉన్న వారి పట్ల మానవత్వాన్ని చాటుకున్నారు పెద్దవడుగూరుకు చెందిన మహిళా పోలీస్.అనారోగ్యంతో చికిత్స పొందుతున్న లబ్ధిదారుడి కోసం ఏకంగా పొరుగు రాష్ట్రమైన కర్ణాటకకు వెళ్లి పెన్షన్ అందజేసి అందరి ప్రశంసలు అందుకున్నారు.పెద్దవడుగూరు మండలానికి చెందిన రిషి అనే బాలుడు గత కొంతకాలంగా 'తలసీమియా' వ్యాధితో బాధపడుతున్నాడు.మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం గత నెల రోజులుగా బెంగళూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో, బాలుడు గ్రామంలో అందుబాటులో లేకపోవడంతో గత రెండు నెలలుగా ప్రభుత్వం అందించే పెన్షన్ అందలేదు.ఈ విషయాన్ని గమనించిన పెద్దవడుగూరు-02 సచివాలయ మహిళా పోలీస్ కేతిరెడ్డి సుశీల, లబ్ధిదారుడి ఇబ్బందిని అర్థం చేసుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా ఆమె స్వయంగా బెంగళూరుకు వెళ్లి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడికి రెండు నెలల పెన్షన్ మొత్తాన్ని ఒకేసారి అందజేశారు.సకాలంలో ఆర్థిక సాయం అందించడమే కాకుండా, బాధితులకు అండగా నిలిచిన సుశీల తీరుపై స్థానికులు మరియు అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే కాకుండా, అవసరమైతే సరిహద్దులు దాటి కూడా అందించవచ్చని ఆమె నిరూపించారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం పట్టు వస్త్రములు సమర్పించిన ఎమ్మెల్యే





**గుత్తి ఏప్రిల్ 01 (రిపబ్లిక్ న్యూస్)**

గుత్తి మండలం కొత్తపేట గ్రామం లో వెలిసినటువంటి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కి ఆలయ కమిటీ పూజారులు ఘన స్వాగతం పలికారు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం లో స్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందదాయం గా ఉందని తెలియజేశారు అలాగే స్వామి వారి కరుణ కటాక్షాలు గుంతకల్లు నియోజకవర్గం ప్రజల మీద ఉండి సుఖ శాంతులు ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ వారు భక్తిశ్రద్ధలతో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జిల్లా అభివృద్ధికి పరిశ్రమలే ముఖ్యం.

### ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించాలి.

### తలసరి ఆదాయం పెంపు లక్ష్యంగా పని చేయాలి. -..జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**కర్నూలు,ఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-**

జిల్లా అభివృద్ధికి పరిశ్రమలే పునాది అని, తలసరి ఆదాయం పెంచేందుకు పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పరిశ్రమల ప్రోత్సాహకాన్ని వినియోగించుకొని మహిళలు, ఎస్సీ, ఎస్టీలు పరిశ్రమలు స్థాపించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తలసరి ఆదాయాన్ని పెంచడం అత్యంత ముఖ్యమని, ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సూచించారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి.యం విశ్వకర్మ పథకంలో పురోగతి సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కర్నూలు జిల్లా నీటి వనరులు తక్కువగా ఉండటం, అక్షరాస్యత శాతం కూడా తక్కువగా ఉండటం వంటి సమస్యలను అధిగమించేందుకు ప్రతి శాఖ తమ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. జిల్లా పరిస్థితులను మెరుగుపరచడానికి అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి మొత్తం 35 ఎంఓయూలు కుదిరాయని, అందులో 11 యూనిట్లు గ్రౌండింగ్ పూర్తిచేసి నిర్మాణ దశలో ఉన్నాయని, 15 యూనిట్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు.

పరిశ్రమలకు ఇచ్చిన ప్రోత్సాహం:-

జిల్లా లో పరిశ్రమల ప్రోత్సాహం (ఇన్సెంటివ్) కింద 12 సంస్థలకు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ క్రింద 4 సంస్థలకు రూ 49,91,306 లు , పవర్ కాస్ట్ రియంబర్స్మెంట్ కింద 8 సంస్థలకు రూ 18, 96,830 లు మొత్తం 12 సంస్థలకు 68,88,136 రూపాయల ప్రోత్సాహం (ఇన్సెంటివ్) ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ( ఏపీ సిడిపి) క్రింద ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం**

ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఏపీ సిడిపి క్రింద ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు జనరల్ కేటగిరి వారికి కోటి రూపాయలు నుండి 5 కోట్ల రూపాయలు విలువగల ప్రాజెక్టులకు 80 శాతం మరియు 5 కోట్ల నుండి 10 కోట్ల విలువ గల ప్రాజెక్టు లకు 70 శాతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందన్నారు. మిగిలిన పెట్టుబడి 20 శాతం మరియు 30 శాతం అసోసియేషన్ లు భరించుకోవాలన్నారు. స్పెషల్ కేటగిరీ క్రింద మహిళలు 50 శాతానికి పైగా ఉంటే మరియు ఎస్సీ, ఎస్టీకి చెందిన వారికి కోటి రూపాయలు నుండి 5 కోట్ల వరకు ప్రాజెక్టు విలువ కు 90 శాతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు. మిగిలిన మొత్తం సంస్థ ప్రతినిధులు 10 శాతం భరించాలని తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి ప్రభుత్వం ఇస్తున్న ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని పరిశ్రమల అధికారులను ఆదేశించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మరియు ఆధ్వర్యంలో జరిగే డిస్ట్రిక్ట్ లెవెల్ స్టీరింగ్ కమిటీ సమావేశానికి లేదా జనరల్ మేనేజర్ , డిస్టిక్ ఇండస్ట్రీస్ సెంటర్ లకు అప్లికేషన్లను పంపాలని కోరారు.

పెండింగ్లో ఉన్న పరిశ్రమల పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని, అందుకోసం ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

సమావేశంలో జిఎం ఇండస్ట్రీస్ అశోక్ కుమార్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ ,

ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, నేడ్కాప్ డివో వీరేంద్ర, జెడి వ్యవసాయ శాఖ వరలక్ష్మి , ఏపీఎంఐపి పిడి సుధాకర్ , ఎల్డీఎం రామచంద్రరావు , మార్కెటింగ్ ఏడీ నారాయణమూర్తి, డి సి ఎల్ వెంకటేశ్వర్లు, జడ్.ఎం మధుసూదన్ , పరిశ్రమల శాఖ డిడి లు జవహర్ బాబు, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ చితిమంటల్లో ప్రపంచం విలవిల



**ఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-**
పశ్చిమాసియా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో అంతుచిక్కడం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్నా అగ్రరాజ్యం అమెరికా పట్టించుకోవడం లేదు. అమెరికా షరతులకు లొంగేది లేదని ఇరాన్ కరాఖండిగా చెప్పడంతో ఎటు వెళుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి ఇలాగే ఉంటే పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచంలో తలెత్తే ఆర్థిక సమస్యల గురించి చర్చ మొదలైంది. నెల రోజులు దాటిన యుద్ధంతో చమురు నుంచి ఆహారం వరకు ప్రభావితం అవుతున్నాయి. అమెరికాకు మంగళవారం నాటి వరకు 36 బిలియన్ డాలర్లకు పైగా నష్టం జరిగింది. ప్రతి సెకనుకు 11,574 డాలర్లు ఖర్చు అవుతున్నాయి. ట్రంప్‌కు వ్యతిరేకంగా అమెరికాలో గడచిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు అక్కడి కార్మికవర్గం ప్రదర్శనలు చేశారు. ఎవరినైనా అదుపులోకి తెచ్చుకోవాలంటే అంతర్జాతీయ సూత్రాలను పక్కన పెట్టు, జనం మీద బాంబులు వేసి చంపు, దేశాలను నాశనం చేయి, అప్పుడు జనం నిరాశతో లొంగిపోతారనే అమెరికా అనుసరిస్తున్న విధానం ప్రపంచ దేశాలకు గుదిబండగా మారాయి. అమెరికా అడుగుజాడల్లో నడుస్తున్న ఇజ్రాయిల్ కూడా రెచ్చిపోవడం దారుణం. ఇదే క్రమంలో భారత ఆర్థిక వ్యవస్థ దిగజారుతుండటం ఆందోళనకరం. మన ఆర్థిక వ్యవస్థ త్వరలోనే ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకుంటుందన్న మోడీ లక్ష్యానికి గండిపడినట్లే. ఎందుకంటే మన ఆర్థిక వ్యవస్థ కూడా ప్రపంచ దేశాల మీద ఆధారపడి నడుస్తోంది. దీనికితోడు చమరు దిగుమతులపై ప్రభావం కారణంగా దేశంలో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా తయారయ్యింది. చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ 95కి పడిపోయింది. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చేనాటికి 2013లో డాలర్‌తో రూపాయి విలువ పోలిస్తే 62గా ఉండేది. రూపాయి విలువ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరిందని అప్పట్లో నిర్మలా సీతారామన్, మోడీ విమర్శించారు. ఇప్పుడు అంతా బాగుందని పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక మంత్రి ప్రకటించడం విడ్డూరం. డాలర్ పడిపోతున్న సమయంలో సైతం రూపాయి విలువ దిగజారడం, ఆసియా లోనే అత్యంత అధ్వాన స్థితికి చేరుకోవడం కేంద్రం వైఫల్యాన్ని చాటిచెప్పేదే. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ఆర్థిక సూచీల వృద్ధి మందగించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తన తాజా నివేదికలో ప్రకటించింది. వాస్తవానికి యుద్ధం ప్రారంభానికి ముందే మన ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర స్థితిలో ఉంది. దేశీయ ముడి చమురు పరిశ్రమ గత 24 నెలల్లో 20 నెలలు కుంచించుకుపోయింది. ప్రస్తుత ఎల్‌పిజి, పెట్రో ఉత్పత్తుల సంక్షోభానికి, తద్వారా ఆర్థిక రంగానికి ముప్పుగా పరిణమించిందనేది నిర్వివాదాంశం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రెండంకెల స్థాయిలో క్షీణిస్తున్నాయి. ఎగుమతులు గత కొన్ని నెలలుగా 5 శాతం నుండి 7 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేస్తున్నాయి.సరుకుల ఎగుమతులు 0.8 శాతం పతనమై 36.61 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పశ్చిమాసియా సంక్షోభం, అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు భారత తయారీ రంగానికి, ముఖ్యంగా ఐటి, ఫార్మా ఎగుమతులకు గొడ్డలి పెట్టుగా మారాయి. ఉత్పత్తికి డిమాండ్ తగ్గిపోయిందని ఈ గణాంకాలన్నీ చెబుతూనే ఉన్నాయి. కేంద్రం చెబుతున్నట్టు 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశ జిడిపి కనీసం 8 నుండి 9 శాతం స్థిరమైన వృద్ధిని నమోదు చేయాలి. వాస్తవంగా 5 శాతానికి మించదనేది నిపుణుల వాదనగా ఉంది. స్టాక్ మార్కెట్‌కు ఈ యేడాది 'బ్లాక్ ఇయర్'గానే మిగిలిపోయింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. విదేశీ పెట్టుబడిదారులు గత ఏడాది కాలంలో రూ.1.80 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడం మార్కెట్లను అగాథంలోకి నెట్టేసింది. పశ్చిమాసియాలో అమెరికా- ఇజ్రాయిల్ రుద్దిన యుద్ధం మనదేశాన్ని గణనీయంగా దెబ్బతీసింది.ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సామాన్యుల జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.2 శాతానికి ఎగిసి 10 నెలల గరిష్ట స్థాయికి చేరుకోవడం ప్రమాద ఘంటికగా చూడాలి. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ విద్యావం తులకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేక పోతోంది. ప్రభుత్వ విధానాలు కొన్ని కార్పొరేట్ సంస్థల లాభాలకూ, కుబేరుల సంపద పెరుగుదలకూ ఉపయోగపడుతున్నాయి. అసమానతలు తీవ్రమవుతున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు దారిద్య్రంలోకి నెట్టబడుతున్నారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం, చిన్న పరిశ్రమలు కునారిల్లడం ఇందుకు నిదర్శనం. వాస్తవ సమస్యలను గుర్తించి పరిష్కరించినప్పుడే దేశానికి నిజమైన ఆర్థిక పురోగతి సాధ్యం. ఇరాన్‌పై దాడుల తరువాత అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. వాటి విలువ ఎంత అన్నది స్పష్టంగా చెప్పలేము. మన దేశంలో రూ.51 లక్షల కోట్లు నష్టపోయినట్లు అంచనా, ఇంకా పతనం కొనసాగితే నష్టాలు పెరుగుతాయి. ఈ ఏడాది చివరి నాటికి అమెరికా మాంద్యంలోకి వెళ్లేందుకు 37 శాతం అవకాశాలున్నట్లు పోలీ మార్కెట్ అంచనా వేసింది. కార్పొరేట్ కంపెనీలు పెరిగిన ఖర్చులను వినియోగదారుల మీద మోపితే ద్రవ్యోల్బణం పెరుగు తుంది, పెట్టుబడులు పెట్టేవారు ఆచితూచి అడుగేస్తారు, నియామకాలు తగ్గిపోతాయి. పశ్చిమాసియా సంక్షోభాన్ని ట్రంప్ ఎలా ముగిస్తాడో తెలియదు. స్వస్తి పలకటం అనివార్యం, అయితే అది అమెరికా నిర్దేశించినట్లు కాదు. ఇప్పుడు ఇరాన్ తన షరతులను ముందుకు తెస్తున్నది, ఇది ట్రంప్ కలలో కూడా ఊహించి ఉండదు.


# ప్రపంచానికి ఒరాకిల్ భారీ కుదుపు

## 30వేల మంది టెక్కీల తొలగింపు -అందులో 12వేమంది భారీతయులు




న్యూయార్క్, **ఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-**
అమెరికా టెక్ దిగ్గజం ఒరాకిల్ మంగళవారం ఒక్కసారిగా భారీ లేఆఫ్స్‌కు శ్రీకారం చుట్టింది. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 1.62 లక్షల మంది సిబ్బందిలో 18 శాతం, అంటే దాదాపు 30,000 మందిని తొలగించినట్లు సమాచారం. వీరిలో ఏకంగా 12,000 మంది భారతదేశానికి చెందిన ఉద్యోగులే కావడం గమనార్హం. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 6 గంటలకు వేలాది మంది ఉద్యోగులకు ఒకేసారి లేఆఫ మెయిల్స్ పంపించారు. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా వారి రోల్స్ అవసరం లేదని పేర్కొంటూ తొలగింపు ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 31నే వారి చివరి పనిదినంగా ప్రకటించడంతో పాటు, కంపెనీ ల్యాప్‌టాప్‌లు, సిస్టమ్‌ల యాక్సెస్‌ను వెంటనే నిలిపివేయడం ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ లేఆఫ్స్ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడింది. ఒరాకిల్ ఇండియాలో సుమారు 30,000 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, వారిలో గణనీయమైన శాతం ఈ కోతలకు గురైనట్లు సమాచారం. అమెరికా, కెనడాలో తొలగించిన ఉద్యోగుల్లో కూడా పెద్ద సంఖ్యలో భారతీయులే ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మేనేజీరియల్ స్థాయిలో ఉన్న ఉద్యోగులే ఎక్కువగా ఈ వేటుకు గురైనట్లు సమాచారం. ఇది ఒక్క విడత మాత్రమేనని, ఇంకా మరిన్ని లేఆఫ్స్ ఉండే అవకాశం ఉందన్న వార్తలు ఉద్యోగుల్లో ఆందోళన పెంచుతున్నాయి. ఏ సమయంలోనైనా మరో చేదు వార్త వినాల్సి వస్తుందేమోనని
ఐటీ ఉద్యోగులు టెన్షన్ పడుతున్నారు. ఒరాకిల్ ప్రస్తుతం నష్టాల్లో లేదు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో కంపెనీ లాభాలు గత ఏడాదితో పోలిస్తే 95శాతం పెరిగి 6.13 బిలియన్ డాలర్లకు చేరాయి. అయితే, కంపెనీ ఇప్పుడు ఏఐ డేటా సెంటర్ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టుతోంది. సుమారు 156 బిలియన్ డాలర్ల ప్రాజెక్ట్ చేపట్టగా, అందులో భాగంగా ఇప్పటికే 50 బిలియన్ డాలర్లు అప్పు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఖర్చులను తగ్గించేందుకు ఉద్యోగాల కోతలు విధిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చర్యల ద్వారా కంపెనీకి దాదాపు 10 బిలియన్ డాలర్ల వరకు నగదు ఆదా అవుతుందని అంచనా. ఇక తొలగించిన ఉద్యోగులకు కంపెనీ కొన్ని పరిహారాలు ప్రకటించింది. అదనంగా మూడు నెలల జీతం,కంపెనీలో పని చేసిన ప్రతి ఏడాదికి 15 రోజుల జీతం, మిగిలిన సెలవులను నగదుగా మార్చుకునే అవకాశం,కార్మిక చట్టాల ప్రకారం గ్రాట్యుటీ.అయితే, ఈ ప్రయోజనాలు కంపెనీ నిర్దేశించిన గడువులోపు రాజీనామా చేసిన వారికే వర్తిస్తాయని పేర్కొన్నారు.

# నేటి నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం



**న్యూఢిల్లీ, ఏఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-**
భారత ప్రత్యక్ష పన్నుల వ్యవస్థలో సరికొత్త అధ్యాయం మొదలైంది. దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఆదాయపు పన్ను చట్టం, 2025' నేటి నుంచి (ఏప్రిల్ 1) అధికారికంగా అమల్లోకి వచ్చింది. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా, పన్నుల విధానాన్ని మరింత సరళంగా, వినియోగదారులకు అనుకూలంగా మార్చే దిశగా ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లు ఆదాయపు పన్ను శాఖ 'ఎక్స్' వేదికగా ప్రకటించింది.
కొత్త చట్టం ప్రధాన లక్ష్యం పన్ను చెల్లింపుదారులకు ఎదురవుతున్న గందరగోళాన్ని తగ్గించడం. పాత చట్టంలోని భాష క్లిష్టంగా ఉండటం, కాలం చెల్లిన నిబంధనలు చేరడంతో ఏళ్ల తరబడి పన్ను చెల్లింపు ప్రక్రియ సంక్లిష్టంగా మారింది. ఈ సమస్యలను అధిగమించేందుకు, పన్నుల విధానంలో పారదర్శకతను పెంచి, అనవసరమైన వ్యాజ్యాలను తగ్గించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు కొత్త చట్టంలో భాషను సులభతరం చేయడంతో పాటు, పాత నిబంధనలను తొలగించారు.ఈ చట్టంతో పాటే 'ఆదాయపు పన్ను నియమాలు, 2026' కూడా నేటి నుంచే అమల్లోకి వచ్చాయి. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) నోటిఫై చేసిన ఈ కొత్త రూల్స్, పాత నియమాల స్థానాన్ని భర్తీ చేశాయి. వీటిలో డిడక్షన్ పరిమితులు, పాన్ కార్డుకు సంబంధించిన నూతన ఆవశ్యకతలు, సులభతరం చేసిన రిపోర్టింగ్ ఫార్మాట్లు వంటి మార్పులు ఉన్నాయి. ఈ మార్పుల వల్ల వ్యక్తులు, వ్యాపార సంస్థలకు రిటర్న్ ఫైల్ చేయడం మరింత సులభం కానుందని ప్రభుత్వం భావిస్తోంది.
కొత్త విధానంలో చేసిన కీలక మార్పుల్లో ఒకటి 'ఫైనాన్షియల్ ఇయర్', 'అసెస్మెంట్ ఇయర్' అనే పదాల స్థానంలో 'టాక్స్ ఇయర్' అనే ఒకే పదాన్ని ప్రవేశపెట్టడం. ముఖ్యంగా కొత్తగా పన్ను చెల్లించేవారికి పాత పదజాలం తీవ్ర గందరగోళానికి గురిచేసేది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఈ మార్పు దోహదపడనుంది. అలాగే, ఐటీఆర్-3, ఐటీఆర్-4 వంటి కొన్ని రిటర్న్ ఫైలింగ్ గడువు తేదీలను కూడా సవరించారు. దీనివల్ల పన్ను చెల్లింపుదారులకు మరింత స్పష్టత లభిస్తుంది.
2026-27 పన్నుల సంవత్సరానికి సవరించిన ట్యాక్స్ స్లాబులు, పెంచిన డిడక్షన్ పరిమితులు పన్ను చెల్లింపుదారులకు కొంత ఉపశమనం కలిగించనున్నాయి. వ్యక్తిగత ఆదాయాన్ని బట్టి దీని ప్రభావం వేర్వేరుగా ఉన్నప్పటికీ, పన్నుల వ్యవస్థను మరింత ఊహించదగినదిగా, స్నేహపూర్వకంగా మార్చాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. ఈ కొత్త చట్టం, నిబంధనల అమలుతో భారతదేశ ప్రత్యక్ష పన్నుల విధానం ఆధునికీకరణ దిశగా కీలక అడుగు వేసినట్లయిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# జీఎస్టీ వసూళ్లలో 8,8శాతం వృద్ధి

## మార్చిలో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు




**హైదరాబాద్ ఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-** దేశంలో జీఎస్టీ వసూళ్లు నెలనెలా భారీగా వసూలు అవుతున్నాయి. దీంతో కేంద్రానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. దేశంలో స్థూల వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా నమోదయ్యాయి. మార్చి నెలకు గానూ 8.8 శాతం వృద్ధితో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాలు పెరగడం, దిగుమతుల కారణంగా పన్ను వసూళ్లు ఈస్థాయిలో పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలను బట్టి తెలుస్తోంది. గతేడాది మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ.1.83 లక్షలుగా నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాల ద్వారా 5.8 శాతం వృద్ధితో రూ.1.46 లక్షల కోట్ల మేర జీఎస్టీ ఆదాయం సమకూరగా.. దిగుమతుల రూపంలో 17.8 శాతం వృద్ధితో రూ.53,861 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. రిఫండ్ల సర్దుబాటు అనంతరం నికరంగా జీఎస్టీ వసూళ్లు రూ.1.78 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తానికి 8.3 శాతం వృద్ధితో జీఎస్టీ వసూళ్లు రూ.22.27 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది.

-------

# ఇరాన్‌పై 800 సార్లు యుద్ధ విమానాల దాడి

## 16వేలకు పైగా బాంబులు వేసిన ఫైటర్లు

## వెల్లడించిన ఇజ్రాయిల్ మిలిటరీ శాఖ

**న్యూఢిల్లీ, ఏఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-** దాదాపు నెల రోజులకు పైగా ఇరాన్, దాని మిత్ర దేశాలపై అమెరికా సహకారంతో ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ దాడులకు సంబంధించిన వివరాలను తాజాగా ఐడీఎఫ్ పంచుకుంది. యుద్ధం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు 800 సార్లు తమ యుద్ధ విమానాలు ఇరాన్ పైకి దూసుకెళ్లాయని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ ఫైటర్‌జెట్లు 16వేలకు పైగా బాంబులను జారవిడిచినట్లు తెలిపింది. ఇరాన్ ప్రముఖ నాయకులు, మిలిటరీ కమాండర్లు, హెడ్‌క్వార్టర్లు, అణు స్థావరాలు, ఆయుధ తయారీ కేంద్రాలు, బాలిస్టిక్ క్షిపణి లాంచర్లు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ధ్వంసం చేశాం. యుద్ధం మొదలైన నాటినుంచి 4వేల లక్ష్యాలపై 10వేలకు పైగా దాడులు చేశాం. దాదాపు 16వేల బాంబులను జారవిడిచాం. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన 2వేల మందికి పైగా సైనికులు, కమాండర్లు హతమయ్యారు. కేవలం 40 సెకన్లలోనే 40 మందికి పైగా సీనియర్ అధికారులను అంతమొందించాం అని ఐడీఎఫ్ వెల్లడించింది. మరో 5వేల కొత్త టార్గెట్లను కూడా గుర్తించినట్లు తెలిపింది. ఇరాన్, దాని అనుబంధ గ్రూప్‌లు తమపై బెదిరింపులకు పాల్పడుతున్నాయని, వాటిని అడ్డుకోవడమే తమ లక్ష్యమని ఐడీఎఫ్ పునరుద్ఘాటించింది. మరోవైపు అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా యుద్ధంపై స్పందించింది. ఇరాన్‌లోని భూగర్భ లక్ష్యాలను కూడా ఛేదించినట్లు వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను తాజాగా విడుదల చేసింది.

# కొండగట్టు ఆలయంలో అపశృతి

## చలువ పందిళ్లు కూలి 15మందికి గాయాలు

**జగిత్యాల, ఏప్రిల్1 రిపబ్లిక్ న్యూస్:-** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజన్న ఆలయంలో అపశ్రుతి నెలకొంది. ఆలయం వద్ద వేసిన చలువ పందిరి కూలి 15 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాసిరకంగా ఏర్పాట్లు చేయడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపిస్తున్నారు. హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హనుమాన్ మాల విరమణ కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు కూడా వేశారు. ఈ క్రమంలో నాసిరకంగా వేయడంతో చలువ పందిరి కూలిపోయిందని భక్తులు ఆరోపిస్తున్నారు.

# 10న వస్తున్న లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ

తమిళ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. ఈ సినిమాలో టాలీవుడ్ బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే సెన్సార్ పనులు పూర్తి చేసుకుని సర్టిఫికెట్ అందుకున్న ఈ చిత్రం, అనేక వాయిదాల తర్వాత ఏప్రిల్ 10న తమిళంతో పాటు తెలుగులోనూ గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తెలుగులో టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ విషయానికి వస్తే.. ఇది 2040వ సంవత్సరం నేపథ్యంలో సాగే ఒక ఆసక్తికరమైన ఫ్యూచరిస్టిక్ రొమాంటిక్ డ్రామాగా కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలోని ఇన్‌స్టంట్ రిలేషన్ షిప్స్‌ను ఇష్టపడని హీరో(ప్రదీప్ రంగనాథన్) హీరోయిన్ (కృతి శెట్టి), పాతకాలం నాటి స్వచ్ఛమైన ప్రేమను కోరుకుంటారు. అయితే వీరి ప్రేమకథకు ఎస్. జే సూర్య ఎలా అడ్డుపడతాడు. ఎస్. జే సూర్య నడుపుతున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనే సంస్థ ఉద్దేశ్యం ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇందులో ప్రేమ గురించే కాకుండా 2040లో ఏం మార్పులు రాబోతున్నాయి అనే చిన్న చిన్న విషయాలను కూడా చాలా చక్కగా చూపించారు మేకర్స్. యోగి బాబు, సీమన్, గౌరీ కిషన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నఈ చిత్రాన్ని లేడీ సూపర్ స్టార్ నయనతారతో కలిసి ఎస్.ఎస్. లలిత్ కుమార్ నిర్మించారు.




# బిజీ షెడ్యూల్ వల్లనే డ్రాగన్‌లో నటించలేకపోయా

## మళయాళ నటుడు టొవినో థామస్ వెల్లడి



టాలీవుడ్ హీరో ఎన్టీఆర్- కన్నడ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో 'డ్రాగన్' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో ఓ పాత్ర కోసం మలయాళ నటుడు టొవినో థామస్‌ని చిత్ర బృందం ఎంపిక చేయనున్నట్లు ఇటీవల వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై టొవినో స్పందించారు. తన కొత్త సినిమా 'పళ్లిచట్టంబి' ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో క్లారిటీ ఇచ్చారు. మలయాళంలో వేరే సినిమాలు చేస్తుండటంతో.. డేట్స్ సర్దుబాటు కాక 'డ్రాగన్'లో నటించట్లేదని తెలిపారు. ' తెలుగు సినిమాల్లో నటించాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. మలయాళంలో వర్కింగ్ కల్చర్ టాలీవుడ్‌కు భిన్నంగా ఉంటుంది. తక్కువ సమయంలోనే షూటింగ్ పూర్తి చేస్తాం. తెలుగు చిత్రాల షూటింగ్ షెడ్యూల్స్ ఎక్కువ ఉంటాయి. పైగా ఒకేసారి రెండు/మూడు చిత్రాల్లో నటించడం నాకు ఇష్టం ఉండదు. ఒక సినిమా పూర్తయ్యాకే మరో సినిమా చేస్తుంటా. ఒకవేళ నేను టాలీవుడ్‌లో ఓ పెద్ద సినిమాలో నటిస్తే.. నేను అంగీకరించిన మూడు/నాలుగు మలయాళ చిత్రాలపై ప్రభావం పడుతుంది. అందుకే తెలుగు సినిమాల్లో నటించలేకపోతున్నా' అని వివరించారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహించిన 'పళ్లిచట్టంబి' ఏప్రిల్ 10న తెలుగులోనూ విడుదల కానుంది.

----------------



# విశ్రాంతి కోసం విదేశాలకు ప్రభాస్

టాలీవుడ్ డార్లింగ్, పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ వరుస షూటింగ్‌ల నుంచి చిన్న విరామం తీసుకున్నారు. ప్రభాస్ తన తదుపరి చిత్రాలపై మరింత జాగ్రత్తగా, పూర్తి ఫోకస్‌తో పని చేస్తున్నారు. ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న డార్లింగ్, కొద్ది రోజులు విశ్రాంతి అవ్వడానికి వెకేషన్‌కు రెడీ అయ్యారు. నిర్విరామంగా షూటింగ్స్‌లో పాల్గొంటున్న ఈ పాన్ ఇండియా స్టార్, వేసవి సెలవుల కోసం ఇటలీకి బయలుదేరారు. తాజాగా బేగంపేట విమానాశ్రయం నుంచి ఆయన ఇటలీకి పయనమయ్యారు. అక్కడ కొద్ది రోజులు ప్రశాంతంగా గడిపిన తర్వాత మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. విరామం తర్వాత ఆయన నేరుగా సెట్స్‌లోకి అడుగుపెట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో బాక్సాఫీస్‌ను షేక్ చేసే రేంజ్‌లో ఉన్న సినిమాలు ఉన్నాయి. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫౌజీ అందులో ఒకటి. ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ఏడాది చివర్లో ఈ సినిమా విడుదలయ్యే అవకాశం ఉందని సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్న చిత్రం స్పిరిట్. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కల్కి సీక్వెల్ షూటింగ్ ప్రారంభమైనప్పటికీ, ప్రభాస్ వెకేషన్ నుంచి రాగానే కీలక షెడ్యూల్స్ ప్రారంభం కానున్నాయని టాక్. బాక్సాఫీస్ వద్ద 'రాజా సాబ్' ఫలితం ప్రభాస్ అభిమానులను కొంత నిరాశపరిచినప్పటికీ, రాబోయే సినిమాల లైనప్ చూస్తుంటే డార్లింగ్ మళ్లీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# తెలంగాణ నేపథ్య కథతో సుకుమార్ నిర్మాణంలో సినిమా



గత కొంతకాలంగా తెలుగు సినిమాల్లో తెలంగాణ నేపథ్య కథలను తరచుగా చూస్తున్నాం. తెలంగాణ మట్టికథలు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రధాన కథావస్తువుగా తీసుకుని దర్శకులు భావోద్వేగ కథలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. 'బలగం' ఈ కోవలోనే ఎలాంటి విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆ చిత్రాన్ని తెలంగాణలోని ప్రతి పల్లెలో తెరలు కట్టుకుని చూస్తూ ఎమోషనల్ అయ్యారు. 'బలగం' తరువాత తెలంగాణ నేపథ్య కథలతో సినిమాలు తెరకెక్కించడానికి దర్శక, నిర్మాతలు ఆసక్తి చూపుతున్నారు. ఇక త్వరలో మరో తెలంగాణ నేపథ్య కథతో సినిమా సెట్స్ మీదకు వెళ్లడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ దర్శకుడు సుకుమార్ తన సొంత నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్ సంస్థపై చిత్రాలు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సుకుమార్ రైటింగ్స్ సంస్థ నాగచైతన్య హీరోగా నటిస్తున్న వృషకర్మ, రామ్‌చరణ్ 'పెద్ది' చిత్రాలకు నిర్మాణ భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా సుకుమార్, నిర్మాత బన్నీవాస్‌లు సంయుక్తంగా ఓ చిత్రాన్ని నిర్మించడానికి ప్లాన్ చేస్తున్నారు. 'బలగం' ఫేమ్ ప్రియదర్శి హీరోగా నటించనున్న ఈ చిత్రం తెలంగాణ నేపథ్య కథతో రూపొందనుందని సమాచారం. ఈ చిత్రం ద్వారా ఓ నూతన దర్శకుడు పరిచయం కాబోతున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. దర్శకుడిగా స్టార్స్‌తో పాన్ ఇండియా చిత్రాలు తెరకెక్కిస్తున్న దర్శకుడు సుకుమార్, నిర్మాతగా కూడా ఇలాంటి కథలతో చిన్న సినిమాలు నిర్మించడం నిజంగా ప్రశంసనీయం.



# సక్సెస్ అయితేనే కృతిశెట్టికి కలిసొచ్చేది!

కృతి శెట్టి టాలీవుడ్ ..కోలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అందం, అభినయం, ట్యాలెంట్ ఉన్నా?టాలీవుడ్ లో అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది. దీంతో కోలీవుడ్ లో కూడా అదృష్టాన్నిపరీక్షించుకుంది. అక్కడా అదే పరిస్థితి. కాకపోతే? తెలుగు కంటే తమిళ్ లో మెరుగ్గా కనిపిస్తోంది. సినిమా ఫ్లాప్ అయినా మరో ఛన్‌గ్స అందుకోగల్గుతుంది. అక్కడైనా ఇలా ఎంత కాలం? దీంతో అమ్మడి కెరీర్ హిట్ కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో కృతి శెట్టి ఆశలన్నీ తాజా చిత్రం -లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ- పైనే ఉన్నాయి. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకె క్కుతోన్న ఈ సినిమాపై కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ మంచి అంచనాలు ఉన్నాయి

ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో మంచి బజ్ ఏర్పడింది. లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా గెస్ట్ రోల్ పోషించడం సినిమాకు కీలకంగా మారింది. ప్రత్యేకించి కృతి శెట్టికి తమిళంలో పెద్ద బ్రేక్ ఇచ్చే సినిమా అవుతుందని ఎంతో ధీమాతో ఉంది. ఈ విషయంలో మేకర్స్ కూడా అంతే కాన్ఫిడెంట్ గా ఉన్నారు. -లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ- సూపర్ హిట్ అయితే కృతి గ్రాఫ్ మళ్లీ ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. సినిమా గనుక ఆశించిన స్థాయిలో ఆడకపోతే? కృతి శెట్టి కెరీర్ మరిన్ని ఇబ్బందుల్లో పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే కొత్త కథానాయికల నుంచి పోటీ పెరగడం, పాన్-ఇండియా సినిమాల ట్రెండ్ నడుస్తుండటంతో, పాత ఫామ్‌ను అందుకోవడం అమ్మడికి సవాలుగా మారింది. తమిళంలో విజయం సాధిస్తేనే తెలుగు మేకర్స్ ఆమె వైపు మళ్లీ చూసే పరిస్థితి కనిపిస్తోంది.

# నాకు వయసుతో పాటే బైకులపై ఆసక్తి పెరుగుతూ వచ్చింది: రాజశేఖర్



సీనియర్ నటుడు డాక్టర్ రాజశేఖర్, తన భార్య జీవిత గురించి ఓ సరదా విషయాన్ని మీడియా ముందు పంచుకున్నారు. తనకు ఎంతో ఇష్టమైన బైక్‌ను, తనకు తెలియకుండానే జీవిత అమ్మేశారని ఆయన నవ్వుతూ చెప్పారు. శర్వానంద్ హీరోగా నటిస్తున్న 'బైకర్' సినిమా ప్రచార కార్యక్రమంలో భాగంగా నిన్న హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఈ ఆసక్తికర సంఘటనను ఆయన వెల్లడించారు.

బైక్స్ అంటే తనకెంత ఇష్టమో వివరిస్తూ, చిన్నప్పటి నుంచి తనకు బైక్స్ అంటే చాలా ఇష్టమని, అమ్మమ్మగారింట్లో బుల్లెట్‌పై ఊరంతా తిరిగేవాడినని ఆయన గుర్తుచేసుకున్నారు. తనకు వయసుతో పాటు బైకులపై కూడా ఆసక్తి పెరుగుతూ వచ్చిందన్నారు. ఆ క్రమంలోనే శేషు సినిమా సమయంలో షూటింగ్ కోసం తాను స్వయంగా యమహా 650 బైక్‌ను కొనుగోలు చేశానని. ఆ తర్వాత కూడా దాన్నే కొన్నాళ్లు నడిపానని చెప్పారు. అయితే, నేను నడిపే విధానం చూసి జీవిత ఆందోళన చెందిందన్నారు. స్పీడ్‌గా డ్రైవ్ చేస్తున్నానని భయపడి తనకు తెలియకుండా జీవిత బైక్ అమ్మేసిందని నవ్వుతూ చెప్పారు.కాగా, ఏప్రిల్ 3న విడుదల కానున్న 'బైకర్' చిత్రంలో రాజశేఖర్ 'బుల్లెట్ సునీల్' అనే కీలక పాత్రలో నటిస్తున్నారు. భారతదేశపు మొట్టమొదటి మోటోక్రాస్ రేసింగ్ చిత్రంగా ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాతో పాటు, తాను 'మగాడు' అనే మరో చిత్రంలో నటిస్తున్నానని, అలాగే తన కుమార్తె శివానితో కలిసి ఓ సినిమాలో కనిపించనున్నట్లు రాజశేఖర్ తెలిపారు.

## పాలిటెక్నిక్ కళాశాలకు పుస్తకాలు బహుకరణ




**నంద్యాల ఏప్రిల్ 1( రిపబ్లిక్ న్యూస్) :**స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో సాంకేతిక విజ్ఞానాన్ని అభ్యసించే విద్యార్థులు మాతృభాషలోని మాధుర్యాన్ని, సాహిత్య విలువలను కూడా పెంపొందించుకోవాలని ప్రముఖ రచయిత కొప్పుల ప్రసాద్ ఆకాంక్షించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గ్రంథాలయానికి ఆయన తాను స్వయంగా రచించిన పుస్తకాలను విరాళంగా అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శైలేంద్ర కుమార్ పుస్తకాలను స్వీకరించి, రచయితను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా కొప్పుల ప్రసాద్ మాట్లాడుతూ.. “సాంకేతిక విద్యార్థులకు తెలుగు భాషపై అవగాహన ఉండటం ఎంతో అవసరం. సాహిత్యం కేవలం వినోదం కోసం మాత్రమే కాదు, అది విద్యార్థులలో సామాజిక స్పృహను పెంపొందించి, ఉన్నతమైన వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుంది“ అని పేర్కొన్నారు. విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన కోరారు.అనంతరం ప్రిన్సిపాల్ శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రయోజనం కోరి తమ కళాశాల గ్రంథాలయానికి పుస్తకాలను బహుకరించిన రచయితకు కృతజ్ఞతలు తెలిపారు.

## అలరించిన కవి సమ్మేళనం



**నంద్యాల ఏప్రిల్ 1 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాలలో ఇంటర్మీడియట్ మూల్యాంకనం కేంద్రంలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం అక్షర ప్రేమికులను విశేషంగా అలరించింది. విధి నిర్వహణలో ఉంటూనే, సాహిత్యంపై ఉన్న మక్కువతో తెలుగు ఉపన్యాసకులు ఈ వేదికపై తమ కవితా ప్రతిభను చాటారు.ఈ కవి సమ్మేళనంలో పాల్గొన్న వివిధ ప్రాంతాల తెలుగు ఉపన్యాసకులు సమకాలీన అంశాలు, సామాజిక స్పృహ, మరియు తెలుగు భాషా విశిష్టతలపై స్వరచిత కవితలను వినిపించారు. ప్రతి కవితా పంక్తి ఆలోచింపజేసే విధంగా, భావయుక్తంగా సాగింది.ముఖ్య అతిథులు మరియు కవులు:ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, పండితులు తమ వాణిని వినిపించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ప్రసాద్, అవధాని గంగుల నాగరాజు,సిహెచ్.మద్దిలేటి,బాలరాజు,సూర్యనారాయణ నరేంద్ర,రఘు రామాచార్యులు, దర్షావళి, మల్లేశ్వరి రెడ్డి తదితరులు పాల్గొని తమ కవితలతో సభికులను మంత్రముగ్ధులను చేశారు.కవితా గానం అనంతరం, సాహితీ రంగంలో వారు చేస్తున్న కృషిని అభినందించారు.వృత్తిపరమైన ఒత్తిడిలో కూడా ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మనసిక ఉల్లాసం కలగడమే కాకుండా, భాషా పరిరక్షణకు తోడ్పడతాయని వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కమనీయం..

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం





**మహానంది, ఏప్రిల్ 1,( రిపబ్లిక్ న్యూస్)**
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 4వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రధాన అర్చకులు నరసింహ బృందం వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కల్యాణాన్ని భక్తజనం కన్నులారా వీక్షించారు. స్వామి అమ్మ వార్లను అత్యంత సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారుద

**.వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవం.**
**ఆకట్టుకున్న కోలాట ప్రదర్శనలు**

మహానంది మండలం గాజులపల్లెలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై అధిష్టించి మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. గ్రామోత్సవంలో భాగంగా మహిళలు, బాలికల కోలాట నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. గ్రామ ప్రజలు ఈ కోలాట ప్రదర్శనను తిలకించారు.



# జిల్లావ్యాప్తంగా విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్

## నేర నియంతరణ, ప్రజల భద్రతకు భరోసా





**నంద్యాల క్రైం, ఏప్రిల్ 1, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా ఎస్పీసునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు.

**జిల్లావ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు**
అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

**రహదారి భద్రత నిబంధనలు... ఉల్లంఘనలపై చర్యలు**
రహదారి భద్రతపై అవగాహన కల్పించడం, ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్దానిక పోలీసులకు గాని, డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

# ఇది పౌష్టిక ఆహారమేనా...?




## రోగులకు వడ్డించే అన్నం,పప్పు నాసిరకం -ఆసుపత్రి భోజనం పై రోగుల ఆవేదన

## ఆహార నాణ్యత పై అధికారులు చోద్యం

**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 01, అనంతపురం**
అనంతపురం సర్వజన ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన ఆహారం అందించాల్సి ఉంది. కానీ ఏజెన్సీల నిర్వాకం వల్లరోగులకు నాణ్యమైన ఆహారం అందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. నాణ్యతలేని ఆహర లోపం వల్ల రోగులకు అందాల్సిన పౌష్టిక ఆహారం అందలేకపోతోంది. దీంతో రోగనిరోధక శక్తి తగ్గి వివిధ రోగాల బారిన పడుతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులకు ముడుపులు అందడంతోనే వాటిని వెనకేసుకునేందుకు ఏజెన్సీలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. దీంతో రోగులు పోషక ఆహారం అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. నాణ్యత లేని ఆహారాన్ని రోగులు తినడం వల్ల ఇంకా బలహీనపడి పోతున్నారు. రోగులకు వడ్డించే అన్నం నాసిరకం... నీళ్ల పప్పు, నీళ్ల రసం, నీళ్ల మజ్జిగ ఇలా వీటి కంటే నీళ్లే నయం.. నీళ్లు తాగిన ఊపిరి పట్టుకోవచ్చేమో కానీ.. ఆసుపత్రిలో ఆసిరకం అన్నం తింటే ఉన్న ఊపిరి కూడా పోయేటట్లు ఉంది. దీంతో రోగులకు పౌష్టిక ఆహారం అందేది దేవుడెరుగు. ఇట్లా నాసిరకం ఆహారంతో లేనిపోని రోగాలు వారికి చుట్టుముట్టుతున్నాయి. అంత దారుణంగా సర్వజన ఆస్పత్రిలో ఉంది. రోగులు ఈ అన్నాన్ని నోట్లో పెట్టుకోవాలంటేనే ఇబ్బందులు పడుతున్నారు.

**నాసిరకం ఆహారం.. రోగుల ప్రాణాలతో చెలగాటం**

అనంతపురం సర్వజన ఆసుపత్రిలో రోగులకు వడ్డించే అన్నం మెనూ బోర్డులను ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ ఏజెన్సీ నిర్వాహకులు మెనూ బోర్డులను ఏర్పాటు చేయకుండానే రోగులకు అన్నం వడ్డించేస్తున్నారు. మెనూ ప్రకారం పెట్టాల్సి ఉన్నా... అది తెలియకపోవడంతో నిర్వాహకులు ఏది పెడితే అది రోగులు తింటున్నారు.



**సర్వజన ఆస్పత్రిలో రోగులకు నాసిరకం ఆహారాన్ని అందిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు**

నాణ్యమైన ఆహారం అందించకుండా ఏజెన్సీ నిర్వాహకులు నాసిరకం ఆహారాన్ని అందిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. పౌష్టిక ఆహారం అందించకపోవడమే నిర్లక్ష్యం.. నాసిరకం ఆహారాన్ని అందించి ... దీంతో నిర్వాహకులు లక్షల రూపాయలను దండుకుంటున్నారు. వీటిని అడిగే నాధుడే ఆసుపత్రిలో కరువయ్యారు. ఇంత తంతు సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న కూడా ఏ ఒక్క అధికారి ప్రశ్నించిన పాపాన పోలేదు.

**పౌష్టిక ఆహారమా... ఎక్కడ నీ చిరునామా**

రోగులకు ప్రత్యేకంగా పౌష్టిక ఆహారాన్ని సరోజన ఆస్పత్రిలో అందించాల్సి ఉంది. పౌష్టిక ఆ ఆహారం దేవుడెరుగు. నాణ్యత లేని ఆహారాన్ని అందించడమే అదునుగా ఏజెన్సీ నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు. నీళ్ల పప్పు నీళ్ల రసం నీళ్ల మజ్జిగతో సరిపెట్టుకొస్తున్నారు. నాసిరకంగా ఆహారాన్ని అందిస్తున్నప్పటికీ పర్యవేక్షించాల్సిన అధికారులు నిద్రమత్తు వదలడం లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు అధికారులు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు. దీంతో రోగులకు అందాల్సిన పౌష్టికాహారం అందకుండా పోతోంది. నాసిరకం ఆహారాన్ని తిని రోగులు ఇంకా బలహీనపడి అనేక రోగాల బారిన పడుతున్నారు.



**సర్వజన ఆసుపత్రి బయట నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్న దాతలు**

**పర్యవేక్షించాల్సిన అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం**


ఆసుపత్రిలో రోగులకు అందించే ఆహారం నాణ్యతను పర్యవేక్షించాల్సిన అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాంట్రాక్ట్ ఏజెన్సీలు నాణ్యతలేని ఆహారం సరఫరా చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. ఆహారం ఎలా ఉంది, రోగులు తింటున్నారా లేదా అన్న విషయాలను ఎవరూ పరిశీలించడం లేదు.అయితే పర్యవేక్షణ లేకపోవడంతో ఏజెన్సీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాసిరకం అన్నం, నీళ్ల పప్పు, రసం వడ్డిస్తున్నా ఎవరూ ప్రశ్నించకపోవడం గమనార్హం. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని రోగుల కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలు కుమ్మక్కయ్యారనే అనుమానాలు, ఆరోపణలు ఉన్నాయి. ఆసుపత్రిలో చికిత్సతో పాటు పౌష్టికాహారం కూడా ముఖ్యమని వైద్యులు చెబుతున్నా ఏమాత్రం పట్టించుకోకుండా అమలు చేయకపోవడం చాలా బాధాకరం అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆహారం నాణ్యతపై పర్వేక్షించాలని రోగులు కోరుతున్నారు.

**భోజనం నాణ్యతపై ఎవరూ పట్టించుకోవడం లేదు**

ఆసుపత్రిలో రోగులకు వడ్డించే ఆహారం నాసిరకం కావడంతో తినలేకపోతున్నామని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నం సరిగా ఉడకకపోవడం, పప్పు పూర్తిగా నీళ్లలా ఉండటం వల్ల పోషకాహారం అందడం లేదని చెబుతున్నారు. రసం, మజ్జిగ కూడా నీళ్లలా ఉండటంతో తినడానికి ఇబ్బంది పడుతున్నామన్నారు. చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చి ఆహారం వల్ల మరింత బలహీనపడుతున్నామని రోగులు వాపోతున్నారు. కొందరు రోగులు బయట నుంచి ఆహారం తెప్పించుకొని తినాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పేద రోగులు మాత్రం తప్పనిసరిగా ఇదే ఆహారం తినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోషకాహారం అందక కోలుకునే సమయం కూడా పెరుగుతోందని, ఆసుపత్రిలో భోజనం నాణ్యతపై ఎవరూ పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోగులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

**దొంగ లెక్కలు వేసుకుని బిల్లులు కాజేస్తున్న వైనం**

పెద్దాసుపత్రిలో ఏజెన్సీలు వడ్డించే అన్నం తినలేక రోగులు బయట దాతలు పెట్టే అన్నం తెచ్చుకొని తింటున్నారు. కానీ రోజుకు ఇంతమంది రోగులకు అన్నం పెడుతున్నామని దొంగ లెక్కలేసుకొని పెట్టేస్తున్నారు. కానీ పెద్దాసుపత్రిలో పెట్టే అన్నం చెత్తబుట్టల్లో దర్శనమిస్తోంది. సగం మందికి అన్నం పెడుతున్నారు. సగం మందికి ఎగరగొడుతున్నారు. బిల్లులు చేసుకుని మొత్తం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇందులో అధికారుల సైతం కుమ్మకయ్యారనే అనుమానాలు ఆరోపణలు ఉన్నాయి.


High Protien డైట్: సాయంత్రం 4.00 గంటలకు రాగి జావా మరియు చిక్కి లేదా సీజనల్ పండు ఇవ్వబడును.
డైట్ ప్లాన్: సర్జరీ చేయించుకున్న వారికి, కాలిన గాయాలతో చికిత్స పొందువారికి High Protien డైట్ ఇవ్వబడును.
మూత్రపిండ వ్యాధిగ్రస్తులకు, డయాబెటిక్ కలిగిన వారికి, గుండె జబ్బులు, క్యాన్సర్ తో బాధ పడే వారికి, , గర్భవతులకు ప్రత్యేకంగా డైట్ మెనూ సూచించబడును.
డైటీషియన్ సంతకం DIETICIAN Head of the Department Department of Dietetics Govt. General Hospital, Ananthapuramu.
అడ్మినిస్ట్రేటర్ సంతకం
మెడికల్ సూపరింటెండెంట్ సంతకం

**ఏజెన్సీ నిర్వాహకులు రోజు రోగులకు అందించే మెనూ లిస్ట్**

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com